


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త
J V NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -44 బుధవారం 16 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి

### స్త్రీ సమ్మిట్ కార్యక్రమంలో భట్టి విక్రమార్క



హైదరాబాద్,ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త): వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశం లభించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులుకు ఫ్రీ రుణాలు ఇస్తున్నామని చెప్పారు. స్వయం సహాయక గ్రూపులకు రూ.20 వేల కోట్లకు పైగా లోన్లు ఇస్తున్నట్లు చెప్పారు. మిగతాది 2లో...

## పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు..!

- మంత్రివర్గ విస్తరణ అధిష్టానం పరిధిలో ఉంది
- సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- హైదరాబాద్ వీడి గ్రామాలకు తరలి వెళ్లాల్సిందే
- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండండి
- విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- పార్టీ ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ సూచన



హైదరాబాద్, ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ...ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడాలైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. మిగతాది 2లో...



## రాష్ట్ర స్వయంప్రతిపత్తిపై సూచనలకు కమిటీ

స్టాలిన్ కీలక నిర్ణయం...

గవర్నర్‌తో విభేదాల నేపథ్యంలో స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం

స్వయంప్రతిపత్తి కోసం తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సు చేయనున్న కమిటీ

పెండింగు బిల్లులపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం 2లో

## తెలంగాణలోనూ ఎన్‌డిఎ కూటమి

అప్పులు, భూముల అమ్మకంతో నడుస్తున్న ప్రభుత్వం

పార్టీ జాతీయ అధ్యక్షుడి రేసులో లేను

మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,,ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త): తెలంగాణలో భూములు, మద్యం విక్రయాలు, అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. భూముల అమ్మకంలో భారాసతో కాంగ్రెస్ పోటీ-పడుతోందన్నారు. హెచ్‌సీయూ అంశంలో తనపై కేసు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధమని తెలిపారు. అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టి చెట్లను నరికిన ప్రభుత్వాలను చూశామా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు తొందరేమీ లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికకు మరో వారం రోజుల సమయం పట్టే అవకాశముందని తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి ప్రతిపాదనల్లో తన పేరు లేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడులో ఎన్డీఏను పునరుద్ధరించామని..

## కేసీఆర్ మంచివారు... నేను రౌడీ టైప్

పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టం

రజతోత్సవ సభకు రాకుండా బెదిరింపులు

వేధించే నాయకులు, అధికారులను వదలబోం

సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు



కామారెడ్డి,,ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు- తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. మిగతా 2లో...

## ఈ యేడు విస్తారంగా వర్షాలు

### ప్రజలకు వాతావరణశాఖ తీపి కబురు



న్యూఢిల్లీ, ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):-దేశ రైతులు, ప్రజలకు భారత వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షాలు విస్తారంగా కురుస్తాయని చెప్పింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే ఎక్కువగానే వర్షాపాతం నమోదవుతుందని మంగళవారం అంచనా వేసింది. మొత్తం సీజన్‌లో ఎల్ నినో పరిస్థితుల అవకాశాన్ని తోసి పుచ్చింది. మిగతా 2లో

## సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్




మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ

కాంగ్రెస్ పార్టీ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా పేరును కూడా చేర్చిన ఈడీ

ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ

,న్యూఢిల్లీ : ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త): నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ ఛార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను పేర్కొంది. ఇదివరకే ఈ కేసుతో సంబంధం ఉన్న ఆస్తుల స్వాధీనానికి ఈడీ నోటీసులు జారీ చేసింది.తాజాగా కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు మిగతా 2లో





## ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు ఆమోదం..!

### రూ.617 కోట్లతో అసెంబ్లీ నిర్మాణం రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణం

- నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగింత
- విశాఖలో ఐటి విస్తరణకు పెద్దపీట
- టిసిఎస్‌కు 21.66 ఎకరాల కేటాయింపు
- 30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం
- ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

అమరావతిఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగించాలని నిర్ణయించింది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటును ఆమోదించింది. పట్టణ ప్రాంతాల్లో వరద నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మిగతా 2లో

# ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు ఆమోదం

**(మొదటి పేజీ తరువాయి)**

విశాఖలోని ఐటీ-హిల్ -3 పైన టీసీఎస్‌కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉరుస క్లస్టర్‌కు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయింపునకు అంగీకరించింది. బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా పవర్ కన్సార్టియమ్‌కు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ఎ÷-లాట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. సచివాలయంలో జరిగిన భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను మంత్రిమండలి చర్చించి ఆమోదించింది. ఎస్సీ వర్గీకరణ , సీఆర్డీఏ, అసెంబ్లీ, హైకోర్టు నూతన భవనాలు వంటి 24 ప్రధాన అంశాలే అజెండాగా క్యాబినెట్ చర్చలు జరిపింది ఈ సందర్భంగా పలు అంశాలకు సంబంధించి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో పూర్తిస్థాయి చర్చ జరిగింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను చంద్రబాబు సర్కార్ నియమించిన సంగతి తెలిసిందే. ఆయన ఇచ్చిన నివేదికను ఏపీ శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు పంపించారు. దాన్ని పరిశీలించిన జాతీయ ఎస్సీ కమిషన్ తిరిగి ఏపీ ప్రభుత్వానికి నివేదించింది. దీనిపై చర్చించిన మంత్రులు ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే సీఆర్డీఏ 46వ అథారిటీ-నిర్ణయాలకు సైతం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్ల అంశాలపైనా మంత్రులు పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదం తెలిపారు. ఎల్ వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకరించింది. అలాగే రూ.30,667 కోట్ల పెట్టుబడులతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల పెట్టుబడుల ప్రోత్సాహక మండలి5వ సమావేశంలో నిర్ణయించారు. వీటి ద్వారా 32,133 మందికి ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. కాగా, ఈ పనులకు కూడా ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయాలను నిమ్మల రామానాయుడు మీడియాకు వివరించారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 26న మత్స్యకార భరోసా సాయం కింద లబ్ధిదారులకు రూ.20వేలు పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలో టీసీఎస్ విస్తరణకు భూమి కేటాయించాలని నిర్ణయించాం. ఐటీని విస్తరించేందుకు మంత్రి లోకేశ్ ప్రయత్నిస్తున్నారు. భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాం. గుంటూరులో ఈఎస్ఐ ఆస్పత్రికి ఉచితంగా భూమి ఇవ్వాలని నిర్ణయించాం. గ్రేహౌండ్స్ విభాగానికి కొత్తవలసలో భూమి కేటాయిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా మంచి రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజలకు సామాజిక న్యాయం జరిగిందని నిమ్మల రామానాయుడు తెలిపారు. సామాజిక న్యాయం కోసం టీడీపీ పని చేసింది.. ఇప్పుడు ఎన్డీయే కూడా కట్టు-బడి ఉందన్న ఆయన.. ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.. జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ జరిగింది.. ఆర్డినెన్స్ రెండురోజుల్లో వస్తుంది.. ఆ తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందన్నారు.. ఇక, ఎన్డీఏ కూటమి వేట నిషేధ సమయంలో మత్స్య కారుల సాయాన్ని పది వేల నుంచి 20 వేలకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుందంటూ మత్స్యకారులకు శుభవార్త చెప్పారు మంత్రి నిమ్మల.. ఈ నెల 26వ తేదీన మత్స్యకారులకు రూ.20 వేల చొప్పు సాయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తారని తెలిపారు.. ఐటీ-సెక్టార్ కి భూములు ఇచ్చే విషయంలో విధానాలు సరళంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాం.. రాజధాని పనులు త్వరితగతిన ప్రారంభించేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు..

రాష్ట్రంలో వైసీపీ కులాలు.. మతాలు.. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోందని మండిపడ్డారు.. మాజీ సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో మతాల మధ్య చిచ్చు పెట్టే కార్యక్రమం జరుగుతోంది. వక్ఫ్ బిల్ పేరుతో ముస్లిం.. పాస్టర్ పేరుతో -క్రైస్తవులు.. గో మరణాల పేరుతో హిందువులను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. రాజ్యసభ లో వక్ఫ్ సవరణ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేసి.. బయటకు వచ్చి డబుల్ స్టాండ్ రాజకీయం చేశారని దుయ్యబట్టారు. డిక్లరేషన్ ఇవ్వడానికి నిరాకరించిన వ్యక్తి టీటీడీపై మాట్లాడతారు... భూమన చరిత్ర ఎవరికి తెలియదు.. ఆయన నాస్తికుడు.. ఐదేళ్ల వైసీపీ పాలనలో గోవులు చనిపోవడంపై నిన్న టీటీడీ ఈవో వివరించారిన తెలిపారు మంత్రి నిమ్మల. ఎస్సీ ఉపవర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఎస్సీ ఉపవర్గీకరణలో 200 పాయింట్ల రోస్టర్ అమలుకు కేబినెట్ నిర్ణయం తీసుకుందని చెప్పారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ఫలాలు సమానంగా అందేలా చర్యలు తీసుకుంటాం. ఎస్సీ ఉపవర్గీకరణ కింద గ్రూప్-1లో 12 ఉపకులాలకు 1శాతం రిజర్వేషన్ రానుంది. గ్రూప్-2లో 18 ఉపకులాలకు 6.5 శాతం రిజర్వేషన్ అమలు కానుంది. గ్రూప్-3లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ వర్తించనుంది. అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అమల్లోకి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మతకలహాలు సృష్టించాలని కుట్రలు చేస్తున్నారని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు అనేక కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. తితిదే ఛైర్మన్‌గా పని చేసిన వ్యక్తి చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. తితిదేపై బురద జల్లి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైకాపా నేత భూమన కరుణాకర్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. తితిదేపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఈవో శ్యామలరావు కూడా చెప్పారు. పాస్టర్ ప్రవీణ్ అంశంపై కొందరు కుట్రలు పన్ని ఆరోపణలు చేశారు. సీసీటీ-వీ ఫుటేజీలను బయటపెట్టేసరికి నోళ్లు మూసుకున్నారని అనిత అన్నారు.

# పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు

**(మొదటి పేజీ తరువాయి)**

శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో సిఎం రేవంత్ మాట్లాడారు. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేశారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు.అలాగే
కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు.

రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు- మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా
జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలంగాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిస చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భార్య అనుమతి లేకుండా దత్తత చెల్లదు...సుప్రీం కోర్ట్

**న్యూఢిల్లీ** ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):
భార్య అనుమతి లేకుండా తీసుకునే దత్తత చెల్లుబాటు కాదని సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది.ఉత్తరప్రదేశ్లోని ఓ కేసుకు సంబంధించి అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు సమర్థించింది. కుమార్తెలకు వారసత్వం దక్కకూడదన్న దురుద్దేశంతో చేసుకున్న దత్తత దస్తావేజుల్లో భార్య సంతకం కూడా తప్పనిసరిగా ఉండాలని కోర్ట్ సూచించింది

## సోనియా, రాహుల్ గాంధీపై ఈడీఛార్జిషీట్

**(మొదటి పేజీ తరువాయి)**

ఆ పార్టీ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా పేర్లను పేర్కొంటూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఏప్రిల్ 25వ తేదీన ప్రత్యేక కోర్టు ఈ కేసును విచారించనుంది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జ్షీట్ దాఖలు చేయడం ఇదే మొదటిసారి. హర్యానాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటల్లోనే ఈ పరిణామం చోటుచేసుకుంది.

## రాష్ట్ర స్వయంప్రతిపత్తిపై సూచనలకు కమిటీ

వివిధ అంశాలపై కేంద్ర ప్రభుత్వం, గవర్నర్‌తో విభేదాలు నెలకొన్న నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర స్వయంప్రతిపత్తిపై సూచనలు చేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. స్వయంప్రతిపత్తి కోసం తీసుకోవాల్సిన చర్యలను ఆ కమిటీ సిఫార్సు చేయనుంది.పలు బిల్లుల ఆమోదంపై తమిళనాడు గవర్నర్, ప్రభుత్వానికి మధ్య విభేదాలు ఉన్నాయి. గవర్నర్ ఆమోదం లేకుండానే 10 చట్టాలను ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈ బిల్లులపై సుప్రీంకోర్టులో సైతం స్టాలిన్ ప్రభుత్వానికి ఊరట లభించింది.పెండింగులో పెట్టిన 10 బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టే భావించాలని భారత అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. దీంతో వాటికి చట్టబద్ధమైన హోదా కల్పిస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం స్వయంప్రతిపత్తిపై సూచనల కమిటీని ఏర్పాటు చేయడం గమనార్హం.

## వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి

**(మొదటి పేజీ తరువాయి)**

హైదరాబాద్ తాజ్ డక్కన్ హోటల్ లో నిర్వహించిన స్త్రీ సమ్మిట్ 2.0 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు భట్టి-. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ- కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రారంభించి డిప్యూటీ సీఎం.. మహిళా సాధికారత కోసమే స్త్రీ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఈ సందర్భంగా డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒకవైపు స్త్రీలను దేవతలుగా చూస్తేనే మరోవైపు కంట్రోల్ చేయాలనే ప్రయత్నం తరతరాలుగా జరుగుతూనే ఉందని అన్నారు. హిందూ కోడ్ బిల్లుతోనే మహిళా సాధికారత ప్రారంభం అయ్యిందని, అంబేద్కర్ వల్లే మహిళలకు హక్కులు లభించాయని గుర్తు చేశారు. మహిళలకు వారతసత్వ హక్కులు లభించాయని తెలిపారు. తెలంగాణలో మహిళలకు ఫ్రీ బస్ స్కీం సక్సెస్ ఫుల్ గా నడుస్తోందని అన్నారు డిప్యూటీ- సీఎం. సోలార్ ఎ÷-లాంట్ నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించామని, దీంతో సోలర్ ఎ÷-లాంట్ నిర్వహణలో మహిళలకు భాగస్వామ్యం లభించిందని అన్నారు. ఇలాంటి స్త్రీ సమ్మిట్ లతో మహిళా సాధికారత సాధించవచ్చని పిలుపునిచ్చారు.

# తెలంగాణలోనూ ఎన్‌డిఎ కూటమి



తెలంగాణలోనూ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేత అని.. ఆయన అంశంపై అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు. మీడియాతో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా పలు కీలక అంశాలపై స్పందించారు. తనను జాతీయ అధ్యక్షుడిగా నియమించనున్నట్టు వస్తున్న ప్రచారాలను ఖండిస్తూ.. ఇప్పటి వరకు దక్షిణాదిలో కేవలం రెండు రాష్ట్రాలకే అధ్యక్షుల నియామకం జరిగిందని, నన్ను జాతీయ అధ్యక్షుడిగా చేయాలన్న ప్రతిపాదన ఎక్కడా లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రస్తుతం పార్టీలో కానీ, కేంద్ర ప్రభుత్వంలో కానీ చర్చలో లేదని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను అనుసరించి భవిష్యత్తులో బీజేపీ తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో భూముల అమ్మకం ద్వారా ప్రభుత్వాన్ని నడపాలనే పద్ధతికి తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. భూములు అమ్మడం, అప్పులు చేయడం, మద్యం అమ్మకాలు... ఇవే ఆదాయం సమకూర్చే మార్గాలుగా ఈ ప్రభుత్వం భావిస్తోంది అంటూ ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ అదే మార్గాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని చెట్ల కొట్టడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక్క చెట్టును కొట్టాలన్నా అనుమతి అవసరం. కానీ, ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘిస్తూ హెచ్‌సీయు భూముల్లో చెట్లను కూల్చుతోందని విమర్శించారు. అటవీ ప్రాంతంలో జంతువులు ఉన్నాయని, తాను ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌కు కట్టు-బడి ఉన్నానని స్పష్టం చేశారు. అక్కడ జంతువులు ఉంది అవాస్తవమా అంటూ ప్రశ్నించారు. అలాగే, ఈ భూముల వెనుక మా ఎంపీ ఉంటే ఆ పేరును బయటపెట్టండని, ఎవరు అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే అంటూ ఘాటుగా వ్యాఖ్యా నించారు. యూనివర్సిటీ- అధికారులు కూడా ఈ భూములు హెచ్‌సీయువే అని స్పష్టంగా చెబుతున్నారని గుర్తు చేశారు. అలాగే హైదారాబాద్ లో ఉన్న పలు బిల్డింగ్ ల్లో ఎ÷-లాట్ లు ఖాళీగా ఉన్నాయి.. వాటిని కొనేందుకు ఎవరు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము పోరాడడం లేదు.. అక్కడ గ్రీనరీ అలానే ఉండాలని మా పోరాటమని అన్నారు. ఐఈ÷ఖ లో జంతువులు ఉన్న మాట వాస్తవం.. నా మీద కేసు పెట్టిన ఎదుర్కోవడానికి నేను సిద్ధం, ఎప్పుడు ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోతుందని అన్నారు. వేరే రాష్ట్రం వ్యాపారస్తులు ఇక్కడ ప్రభుత్వాన్ని కూల్చుతారు వారికేమి పని.. వక్ఫ్ చట్టం పై ఆందోళన చేయడం అంటే భూ బకాసురులకు వత్తాసు పలికినట్టే అని వ్యాఖ్యానించారు. ఎంఐఎం కబ్జా దారులను పోగేసి ఆందోళన చేస్తుందని, కాకపోతే పేద ముస్లిములకు మాత్రమే ఆందోళన చేసే హక్కు వాళ్లకు ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం వల్ల ఏమి నష్టమో చెప్పాలని.. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరగదని, వక్ఫ్ చట్టం పైన మేము మా మేనిఫెస్టోలో పెట్టే చేశామని తెలిపారు. ఇక్కడ కూడా మైనారిటీ- వర్గాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని, ఈ నెల 17న సన్నాహక సమావేశం ఉందని తెలిపారు. ముస్లిం ప్రార్థన మందిరాలకు వక్ఫ్ బోర్డు కు సంబంధం లేదని, మజీదుల ద్వారా వచ్చే ఆదాయంతో వక్ఫ్ బోర్డు నడవదన్నారు. ఎన్నికలన్నప్పుడు ఓటర్లందరిను కలుస్తాం.. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఈ పార్టీ.. ఆ పార్టీ.. అని కాకుండా అందరినీ ఓట్లు- అడుగుతామని అన్నారు. ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన ఆ పార్టీ పక్కన చేరి ఎంఐఎం ప్రాభల్యం పెంచుకుంటు-ందని అన్నారు. ఎంఐఎం చిన్నగా న్యూ సిటీ- లోకి వచ్చిందని.. ఎర్రగడ్డ, బొరబండ లాంటి చోట్ల ఆ పార్టీ కార్పొరేటర్ లు గెలిచారని అన్నారు.

భవిష్యత్ లో హైదారాబాద్ ను కబ్జా చేసే ప్రయత్నం ఆ పార్టీ చేస్తుందని కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకి బిగ్ బాస్ అసదుద్దీన్ ఒవైసీ అని కామెంట్ చేసారు.

## కేసీఆర్ మంచివారు... నేను రౌడీ టైప్

**(మొదటి పేజీ తరువాయి)**

కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం... మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టు-కున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలి. తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్ఎస్ పార్టీ. స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఏకైక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు... అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాము. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. ఎవరో భిక్షపెడితేనో, ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణను తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని వివరించారు. చివరి గింజ వరకు వడ్లు కొని కేసీఆర్ చరిత్ర సృష్టించారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం అదే పార్టీ అని కవిత విమర్శించారు. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

## ఈ యేడు విస్తారంగా వర్షాలు

**(మొదటి పేజీ తరువాయి)**

నాలుగు నెలల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.మొత్తం దీర్ఘకాల సగటు- వర్షాపాతం 105శాతంగా ఉంటుందని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. న్యూఢిల్లీలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. దేశంలో 1971-2020 మధ్యకాలంలో దీర్ఘకాల సగటు- 87 సెంటీమీటర్లు మాత్రమే ఉండాదని పేర్కొన్నారు. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాపాతంతో సంబంధం ఉన్న ఎల్ నినో పరిస్థితులు ఈ సారి అభివృద్ధి చెందే అవకాశం లేదన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్నాటకలోనూ సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని చెప్పింది. వాతావరణ శాఖ ఇచ్చిన అప్‌డేట్ దేశ రైతులకు ఎంతో ఉపశమనం కలిగించనున్నది.నైరుతి రుతుపవనాలు భారత దేశ వ్యవసాయరంగానికి ఎంతో కీలకమైనవి. వ్యవసాయం దేశ జనాభాలో దాదాపు 42.3 శాతం మందికి జీవనోపాధి అందిస్తున్నది. అదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థకు 18.2శాతం దోహదపడుతున్నది. ఇటీ-వల కాలంలో వర్షం కురిసే రోజులు తగ్గుతుండగా.. స్వల్ప వ్యవధిలో భారీ వర్షాలు పెరుగుతోంది. దాంతో తరచూ కరువులు, వరదలు సంభవిస్తున్నాయని వాతావరణశాఖ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికే తీవ్రమైన వేడితో అల్లాడుతున్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకు గణనీయంగా ఎక్కువ సంఖ్యలో వేడిగాలులు వీచే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా వైవిధ్యం మరింత పెరిగిందని పేర్కొంటు-న్నారు.

జర్నలిస్ట్ వార్త
బుధవారం 16 ఏప్రిల్ 2025

# వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

- రోగ నిరోధక టీకాలు చిన్నారులకు తప్పనిసరి - టీకాలు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి

- వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు





**వరంగల్/ఏప్రిల్ 15(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశపు హాల్లో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షతలో వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, సూపర్వైజర్, సంబధిత సిబ్బందికి స్పెషల్ ఇమ్యునైజేషన్ డ్రైవ్ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకి ఇచ్చే వ్యాధి నిరోధిక టీకాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేసినప్పుడే మాతా శిశు ఆరోగ్య రక్షణ ఉంటుందని తెలిపారు. రొటీన్ ఇమ్యునైజేషన్ లో టీకాలు తీసుకోకుండా మిస్సయిన చిన్నారులను గుర్తించి వారికి టీకాలు ఇవ్వడం, దానికోసమని ఒక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి అర్హత కలిగిన శిష్యులకు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని కోరారు. ప్రత్యేక స్పెషల్ ఇమ్యునైజేషన్ క్యాంపెయిన్ డ్రైవ్ 3 రౌండ్లలో జరుగుతుందన్నారు. మొదటి రౌండు ఏప్రిల్ లో 21 నుండి 28 వరకు రెండవ రౌండ్ మే 21 నుండి 28 వరకు మూడవ రౌండ్ జూన్ నెలలో 23 నుండి 30 వరకు వాక్సినేషన్ జరుగుతుందని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలను నిల్వచేసే ఈవిన్ అనే మొబైల్ అప్లికేషన్ పైన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కోవిడ్ వ్యాక్సినేషన్ రూపొందించిన కోవిన్ పోర్టల్ లాగా గర్భిణులకు చిన్నపిల్లల కోసం రూపొందించిన యు-విన్ పోర్టల్ పై శిక్షణ ఇచ్చారు. ఇకనుండి వ్యాధి నిరోధిక టీకా తీసుకున్న చిన్న పిల్లల యొక్క వివరాలు తప్పకుండా యు విన్ పోర్టల్ లో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు, డిస్ట్రిక్ట్ ఎమనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సూపర్వైజర్లు, ఫార్మసిస్టులు, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పై అవగాహన కార్యక్రమాలు చెయ్యాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి /ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):** భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు అన్ని మండలాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ తయారు చెయ్యాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం భూ భారతి నూతన రెవెన్యూ చట్టం, ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియపై అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ మాత నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని ఆయన స్పష్టం చేశారు. నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ చేయాలని తెలిపారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కొరకు వచ్చే ప్రజలతో గౌరవప్రదంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను సావధానంగా విని పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. హెల్ప్ డెస్క్ కు వచ్చే ప్రజల వివరాలు రిజిష్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ములుగు, ఖమ్మం నారాయణపేట, కామారెడ్డిలలో ఒక్కొక్క మండలాన్ని ఎంపిక చేసిందని తెలిపారు మే నెలలో మన జిల్లాలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాల్సి ఉంటుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహణ లో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో పూరెస్టు ఆఫ్ ది పూర్ కుటుంబాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని అట్టి జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాభితా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ఇట్టి ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాభితా అందజేయాలని, 22 నుంచి 30 తేదీ వరకు ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హుల ఎంపిక చేయాలన్నారు.

ఈ టెలి కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైంది

## - సంబంధిత అధికారులు పరిరక్షణ చర్యలు చేపట్టాలి

- వరంగల్ ఆర్డీఓకు పిర్యాదు చేసిన స్థానికుడు - ఉద్యమిస్తున్న ప్రజా సంఘాల నాయకులు





**పర్వతగిరి/ఏప్రిల్ 15(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామ పరిధిలో 489 సర్వే నెంబర్లో గల ప్రభుత్వ భూమి సబ్ డివిజన్ గా అన్యాక్రాంతమైందని అన్నారం స్థానికుడు సద్దాం హుస్సేన్ మంగళవారం వరంగల్ జిల్లా ఆర్డీఓ సత్యపాల్ రెడ్డికి పిర్యాదు చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అన్నారం షరీఫ్ గ్రామ పరిధిలో 489 సర్వే నెంబరు (పోరంబోకు భూమి ప్రభుత్వానికి చెందిన భూమి. 1977 భూ బదలాయింపు నిషేధిత చట్టం మరియు 2007 సవరణ చట్టం సెక్షన్ 22ఏ ప్రకారం ఈసర్వే నెంబర్ నిషేధిత భూముల జాబితాలో ఉంది. ఈ భూమి సబ్ డివిజన్ గా 489/2 (2 గుంటలు), 489/2లో మరో(2 గుంటల భూమి) అన్యాక్రాంతమైందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. భూ దురాక్రమణ చట్టం 1905, భూ కబ్జా (నిషేధ) చట్టం 1982 ప్రకారం ఆక్రమణ దారులపై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకొని, పరిరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

**తహశీల్దారుకు వినతి సమర్పించిన ప్రజా సంఘాల నేతలు**

ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజాసంఘాల నేతలు పర్వతగిరి తహశీల్దార్ వెంకటస్వామికి వినతి అందజేశారు. మండలంలోని అన్నారం గ్రామంలో 489 సర్వే నెంబరులో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించిన అదే గ్రామానికి చెందిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ వినతి ద్వారా కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నారం షరీఫ్ గ్రామంలో దర్గా బావికి, జనరేటర్ కు వెళ్లే బాటను ఆక్రమించి గోడ కట్టిన వ్యక్తిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు.

అన్నారం గ్రామం అంటేనే ప్రాముఖ్యమైన యాత్ర స్థలం కాబట్టి, ప్రతి రోజున వేలాదిమంది భక్తులు వచ్చి వెళు తుంటారని వారు అన్నారు. గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై స్థానిక అధికారులకు గతంలో అనేక సార్లు ఫిర్యాదు చేసిన, పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. అన్నారం గ్రామంలో ప్రభుత్వ భూమి అక్రమానికి గురవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై వరంగల్ జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

**సంబంధిత అధికారులకు తీరికలేదు**

ఇదే అన్నారం గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిని దర్గా ముందు భాగంలో ఆక్రమించారని అనేక ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ఇట్టి విషయమై సంబంధిత అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించారు. ఎరుపు రంగుతో వారి స్థలం వరకు ఓ గుర్తును ఆ స్థలంలో ఏర్పాటు చేశారు. ఆ స్థలాన్ని కబ్జా చేశారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు పరిరక్షించాలని కోరుతూ అనేకులు ఫిర్యాదులు చేసిన సందర్భాలు ఉన్నాయి. అన్నారం గ్రామం ఓయాత్ర స్థలంగా గుర్తించబడింది కాబట్టి అక్కడి స్థలానికి విలువ పెరిగిందని చెప్పాలి. ఈ క్రమంలో ఉన్న స్థలాన్ని ఆక్రమించే విధంగా ఆ గ్రామస్తులు పనిలో పడ్డారు. ఈ సందర్భంగా కొద్ది రోజులకు ఒకసారి ఇలాంటి ప్రస్తావన



కాపాడగలరని నా యొక్క విన్నపము.

జతపరచమైనది: 489/2 సర్వే నెంబర్ యొక్క జిరాక్స్ నకలు ప్రతులు. (ఆక్రమణ దారులకు సంబంధించినవి .)

REVENUE DIVISIONAL OFFICE WARANGAL 15 APR 2025

ఇట్లు
పటాన్ సద్దాం ఖాన్
తండ్రి: ఖాన్ సాబ్
అన్నారం షరీఫ్
పర్వతగిరి
వరంగల్
సెల్:9490584152

ప్రచారంలోకి వస్తూనే ఉంది. అధికారుల పుణ్యమాని మరి కొద్ది రోజుల తర్వాత ఆ విషయం తుడిచిపెట్టుకుపోతుంది. అయినప్పటికీ ప్రస్తుతం అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆర్డిఓకు ఫిర్యాదు చేశారు. ప్రజా సంఘాలవారు స్థానిక తహశీల్దార్ అధికారికి వినతి సమర్పించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి, ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించాలని ఫిర్యాదులు కోరుతున్నారు. ఇట్టి విషయమై సంబంధిత ఉన్నతాధికారులతో పాటు దానికి అధికారం స్పందించి ఆక్రమణకు గురైన భూమిని రక్షించనున్నారా? మళ్లీ నిర్లక్ష్యం చేయనున్నారా? వేచి చూడాల్సిందే మరి..

# బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

- అంబేద్కర్ యువజన సంఘం




**వర్ధన్నపేట/ఏప్రిల్ 15(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన సాతుపెల్లి ఎల్లయ్య(53) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మంగళవారం ఇల్లంద గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. అనంతరం 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జోగుల సంపత్, గ్రామస్తులు సాతుపెల్లి భిక్షపతి, ఏసోబు, అందే కృష్ణమూర్తి, యూత్ సభ్యులు రాజశేఖర్, శ్రీకాంత్, కార్తీక్, మంద శ్రీకాంత్, నాగరాజు, రాజుకుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ప్లీనరీ సభలో దిగ్విజయం చేయాలి

-ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ సుదర్శన్ రెడ్డి.




రాయపర్తి/ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త)బీ ఈ నెల 21న సికింద్రాబాద్ సీతాపల్మండి లో జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల ఫ్లోర్ ప్లీనరీ సభలో ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మందాటి సుదర్శన్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని అంగడి ప్రాంతంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఎనగందుల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి ప్లీనరీ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారుల ఆకాంక్షలు హక్కులు ఈ ప్లీనరీ ద్వారా ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుంది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులను గుర్తించి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య సలహాదారు ఎండి నయీమ్,మండల ఉపాధ్యక్షులు అపావత్ పంతులు నాయక్, రావు రాజిరెడ్డి,మంద యాకూబ్ రెడ్డి, మాలోతు దేవేందర్,మునావత్ సేవిలాల్, నంచర్ల దామోదర్,మండల సహాయ కార్యదర్శి తేజావత్ సంతోష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ

**పర్వతగిరి/ఏప్రిల్ 15(జర్నలిస్ట్ వార్త):** పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు మండల పరిధిలోని గ్రామాలలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అందించనున్నట్లు మంగళవారం పశువైద్యాధికారి డాక్టర్ కే. రాజు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం




**పర్వతగిరి/ఏప్రిల్ 15(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో మంగళవారం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.. మండలంలోని బూరుగుమల్ల, ముంజలకుంట తండా కేంద్రాలను సొసైటీ వైస్ చైర్మన్ సందెల నవీన్ కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి, మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మల్లాడి అశోక్ రెడ్డి, ధరావత్ యాక్య, నోడల్ అధికారి వినోద్, సీఈవో సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.



# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కుడా చైర్మన్



**వరంగల్/ఏప్రిల్ 15(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ మహానగరంలోని భద్రకాళి దేవాలయాన్ని మంగళవారం వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సందర్శించి, దర్శించ ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు, మహా ఆశీర్వచనం అందచేశారు. ఈ కార్యక్రమంలో పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





**రాయపర్తి/ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):**రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని ఊకల్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మెన్ కుందూరు రామచంద్ర రెడ్డి, ఎర్ర కుంట తండా లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రైతులు కష్టపడి పండించిన పంట ను దళారులకు అమ్మి మోసపోవద్దని అన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర తో పాటు 500 రూపాయల బోనస్ ను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కిరణ్ కుమార్, పాక్స్ సీఈఓ సోమి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కృష్ణమా చార్యులు,గుగులోత్ శ్రీనివాస్, జినుగు రత్నాకర్ రెడ్డి,సూధుల నిఖిల్,రాంబాబు, హరినాథ్,యాదగిరి రెడ్డి,సదా శ్రీను,రవి, తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డులు అందుకున్న మండల వాసులు



**రాయపర్తి/ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలం కేంద్రానికి చెందిన అంబేద్కర్ వాది సామజిక కార్యకర్త ఐత సంపత్, మైలారం గ్రామానికి చెందిన గబ్బేట బాబు, ఊకల్ గ్రామానికి చెందిన పోలెపాక బిక్షపతి లకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా సోమవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలలో భాగంగా గత కొన్ని ఏళ్ళ నుంచి దళిత బడుగు బలహీన వర్గాలకు మానవ దృక్పథంతో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి వారికి దళిత రత్న అవార్డు లను అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా అందుకున్నారు.

## రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర

**-భారత రాజ్యాంగ పరిరక్షణలో దేశ పౌరులందరూ భాగస్వామ్యం కావాలి.**




**రాయపర్తి/ఏప్రిల్ 15(జర్నలిస్ట్ వార్త):**పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రంలోని బీజేపీ కుట్ర చేస్తుందని,రాజ్యాంగ పరిరక్షణలో దేశ ప్రజలందరూ భాగస్వాములు కావాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని గన్నారం,తేట్టే కుంట తండా,తిరుమలాయ పల్లి గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర ను చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని అన్నారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత 70 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, బీజేపీ ప్రభుత్వం ప్రధాని మోదీ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రతీ గడపకు వెళ్లి జైభీమ్ జైబాపు జైసంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్,బీసీ సెల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి,ఎస్టి సెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్,మాచర్ల ప్రభాకర్,కుంట రమేష్,కందికట్ల రాజయ్య,జినుగు రత్నాకర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,ఎండీ మహామూద్,ఉల్లంగుల నర్సయ్య,గబ్బట బాబు,ఎండి కాజమియా,వనజ రాణి,కోటేశ్వర్, ఎండి నయీమ్,రామ నాయక్,జలగం యాకయ్య,గిరిగాని రాజు,డీజే శ్రీను, వేణు,ప్రవీణ్,తిరుమలయపల్లి గ్రామపార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి,గన్నారం గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టే ఎల్లేష్, మల్యాల నరసింహమూర్తి,ఎస్కే రఫీ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని కూలుస్తామని ఎక్కడా అలేదు

**ప్రభుత్వపై వ్యతిరేకత వస్తోందని చెప్పాం**

**తామంతా కెసిఆర్ ఆత్మలేమనన్న కొత్త ప్రభాకర్ రెడ్డి**



సిద్దిపేట,ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):
రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలుస్తామంటూ తాను ఎక్కడా చెప్పలేదని దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయా వర్గాల వారు తమ దృష్టికి తెచ్చిన అంశాలను తమ కార్యకర్తల సమావేశం లో మాట్లాడుకున్నామని ఆయన వివరించారు. మంగళవారం సిద్దిపేటలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిన్నరగా అన్ని రంగాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని.. దాని ఫలితమే ప్రభుత్వంపై ఈ అసంతృప్తి అని ఆయన అభివర్ణించారు. అయితే తాను బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆత్మనే.. తానే కాదు పార్టీలోని శ్రేణులంతా కేసీఆర్ ఆత్మేనని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లు ఉండాలని తమ పార్టీ అధినేత కేసిఅరే ఆకాంక్షించారన్నారు. ఎందుకంటే.. వారిపై వచ్చే వ్యతిరేకత మరో పదిహేను, ఇరవై ఏళ్ళు వరకు బిఆర్ఎస్ అధికారానికి ఉండడానికి ఎటువంటి ఢోకా ఉండదని తమ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పారని వివరించారు. తమ బాస్ కాంగ్రెస్ పార్టీ నేతలను ఐదేళ్లు పాలించాలని కోరుకుంటే తాము మాత్రం కూలుస్తామని ఎందుకంటామని ఆయన ఎదురు ప్రశ్నించారు. గజ్వేల్ ఇంచార్జ్‌గా తాను ఏడేళ్లు ఉన్నాను.. దీంతో ఆ సమయంలో సీఎం కేసీఆర్ సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో భూ అక్రమాలపై ఎలాంటి చర్యలకైనా తాను సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. ప్రభుత్వం మీది.. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రి పొంగులేటి సహా, అందరు మంత్రుల అవినీతిని వెలికితీయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మంచి చేస్తే అభినందిస్తాం.. కృతజ్ఞతలు చెబుతాం.. మాకు నిధులు ఇవ్వకుంటే మాత్రం నిలదీస్తామని ప్రభాకర్ రెడ్డి కుండ బద్దలు కొట్టారు. మల్లన్నసాగర్ నిర్మాణానికి త్యాగం చేసింది తమ దుబ్బాక నియోజకవర్గ ప్రజలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 14 గ్రామాలు నిండా మునిగాయని.. తమకు నెత్తిమీద నీళ్ళ కుండా ఉన్నా తాగు, సాగు నీళ్ళు మాత్రం రావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి నుంచి కాలువలు తవ్వుకుని వేరే ప్రాంతాలకు, జిల్లాలకు నీరు తీసుకుంటుంటే తాము మాత్రం చేతులు ముడుచుకొని కూర్చుంటామా ? అని ప్రశ్నించారు. అభివృద్ధి నిధులు బడ్జెట్ సమయంలోనే ప్రతి నియోజకవర్గానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఇదే అంశాన్ని అసెంబ్లీలో తమ లాంటి ఎమ్మెల్యేలమంతా నిలదీస్తామని స్పష్టం చేశారు.

# గోనె సంచులు అందించడం లేదని రైతులు ఆగ్రహం

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకట్**



**తల్లాడ/ఏప్రిల్15( జర్నలిస్ట్ వార్త):** సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు సకాలంలో గోనెసంచులను అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ పేర్కొన్నారు.మంగళవారం అకాల వర్షాలు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సత్వరమే గొనె సంచులు అందించాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని వెంకట్ అన్నారు. తల్లాడ సహకార సొసైటీ పరిధిలోని సన్నా, చిన్న కారు రైతులకు గోనె సంచులు ఇవ్వడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన తమకు పంట చేతికి వచ్చే సమయంలో వడ్లను అమ్మకానికి తీసుకెళ్తే గోన సంచులు ఇవ్వకుండా కార్యాలయాలు చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని ఒక ప్రభుత్వ కార్యాలయాల్లో, భవనాల్లో నిల్వ ఉంచి రైతులకు గోనె సంచులు ఇవ్వాల్సి ఉండగా అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఓ బడా రైతుకు సంబంధించిన ఇంట్లో ధాన్యాన్ని ఉంచి కొంతమందికి మాత్రమే గోన సంచులను అందిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సన్న, చిన్న కారు రైతులకు మాత్రం సంచులు ఇవ్వడం లేదని పేర్కొంటున్నారు. అకాల వర్షాలు వస్తున్నందున రైతులు గోనే సంచులు లేక పంటను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. కొంతమంది సొసైటీ అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై కమిషన్ల కోసం కటింగులు పేరుతో కింటాకు ఐదు నుంచి పది కిలోలు అడుగుతూ గ్రామాల్లో కాటాలు వేయకుండా కాలం గడుపుతున్నారన్నారు. అకాల వర్షం పడే అవకాశం ఉన్నందునా జిల్లా అధికారులు దృష్టి సారించాలన్నారు. లేని పక్షంలో రైతులందరూ రోడ్డు ఎక్కే పరిస్థితి ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకొని ప్రతి ఒక్క రైతులకు గోనెసంచులను సకాలంలో అందించాలని రైతులు కోరారు.

# కేసిఆర్ రైతులను రాజును చేశారు

## రేవంత్ రైతులను మోసం చేశారు.

**రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు. - మాజీ ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య**







**కల్లూరు/ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):** కేసిఆర్ రైతులను రాజును చేస్తే,రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని మాజీ ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ , తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల బీ ఆర్ ఎస్ నాయకులతో కలిసి సండ్ర వెంకటవీరయ్య పరిశీలించారు.అకాల వర్షంతో తడిచిన మొలకులు వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ శివాలయం వద్ద గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడారు,అనంతరం బిఅర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ధర్నా చేపట్టారు.తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,ఎకరానికి 20 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందు చూపు లేకపోవడంతో అకాల వర్షాలకు జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు..బస్తాలు ఇవ్వకపోవడం, ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేయకపోవడం,మిలర్లను ఒప్పించటం లో విఫలం అవటం తోనే నేడు ఈ పరిస్థితి ఏర్పడింది అని ప్రభుత్వం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక్క పుల్లయ్య బంజర కొనుగోలు కేంద్రంలోనే లక్ష బస్తాల ధాన్యం వర్షానికి తడిచిపోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లాకు ప్రత్యేక అధికారిని నియమించి తడిచిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.కాలి గన్ని సంచులను అధికారుల పర్యవేక్షణ లేకుండా, గ్రామాలలో గల కాంగ్రెస్ నాయకుల వద్ద ఉంచి వారికి ఇష్టమైన వారికి ఇస్తున్నారని, మండలంలో ఒక గ్రామంలో ఖాళీ సంచుల కోసం కాంగ్రెస్ పార్టీలోని రెండు గ్రూపులు వారు అధికారుల ఎదుటనే ఘర్షణ పడ్డారని, విమర్శించారు.కేసీఆర్ ప్రభుత్వము హయాంలో పశ్చిమ బెంగాల్ నుంచి సంచులను తెప్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యమును కొనుగోలు చేసామని తెలిపారు.రైతే రాజ్యంగా కాంగ్రెస్ పాలన అని మాయమాటలు చెప్పి రైతులను ప్రభుత్వం ఆగమాగం చేసిందని, దుయ్యబట్టారు.కనీసం కలెక్టర్ కానీ జిల్లా అధికారులు కానీ మండల అధికారులు కానీ ఇంత పెద్ద ఎత్తున రైతులకు నష్టం కలిగితే కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పాపాన పోలేదని, రాబోయే కాలంలో రైతులు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.మన జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడ ఈ జిల్లాకు ఏమి ఉపయోగం లేదని మంత్రులందరూ ఆకాశంలో హెలికాప్టర్ల మీద తిరగడమే సరిపోతుందని భూమిని నమ్ముకున్న రైతుల కోసం భూమ్మీదికి దిగాలని ఎద్దేవా చేశారు. ధాన్యం వెంటనే కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతాం అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు,సత్తుపల్లి మునిసిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి. మహేష్,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోగోలు లక్ష్మణరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు కట్ట అజయ్ కుమార్, లక్కినేని రఘు, తల్లాడ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డం వీరమోహన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్ కల్లూరు,తల్లాడ మండల నాయకులు పెద్దబోయిన. మల్లేశ్వరరావు, కాటంనేని వెంకటేశ్వరరావు, మండల రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పొంగులేటి సుధాకర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

**-సత్తుపల్లి బిజెపి ఎస్సీ, ఎస్టీ, జొన్నలగడ్డ నరేష్, బానోత్ విజయ్.**





**సత్తుపల్లి/ఏప్రిల్ 15(జర్నలిస్టు వార్త):**పొంగులేటి సుధాకర్ రెడ్డి మూడు నాలుగు పార్టీలు మారిన వ్యక్తి కాదని, ఆయనపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి సత్తుపల్లి బిజెపి ఎస్సీ, ఎస్టీ, జొన్నలగడ్డ నరేష్, బానోత్ విజయ్ లు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులు కుటిల బుద్ధి చూడండి పొంగులేటి సుధాకర్ రెడ్డి ఒక మహోన్నత వ్యక్తి ఆయన అంబేత్కర్ విగ్రహాని శుభ్రపరిచే క్రమంలో అక్కడున్న టైల్స్ పై ఉన్న నీళ్ళు పై కాలు వేస్తే బెస్కి జారి కింద పడ్డారు దాన్ని ఆసరా గా తీసుకొని కుటిల కాంగ్రెస్ నాయకులు కొంతమంది ఆ పెద్దమనిషిని నోటికి వచ్చిన విధంగా మాట్లాడుతున్నారు. పొంగులేటి ఏదో దేశద్రోహం చేసినట్టు మాట్లాడుతూ ఉన్న (పేరు చెప్పుకోలేని కాంగ్రెస్ ఎస్సీ సెల్ వాళ్ళు) మారింది ఒక పార్టీ అది కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ కుటిల రాజకీయాలనుండి విరక్తి చెంది ఈ దేశం కోసం జాతీయ భావజాలంతో పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీలో చేరారు. అది కూడా ఒకప్పుడు అంబేద్కర్ జాతీయ భావజాలం తో అందరూ పనిచేయాలని ఈ దేశంలో అందరకి జాతీయ బావజాలం ఉంటే భారతదేశం యూనిటీగా ఉండిద్దని కూడా చెప్పారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి విగ్రహం పరిశుభ్రం చేసే క్రమంలో ఏదో కాలుజారి కిందపడినంత మాత్రాన అంబేద్కర్ గారే కింద పడేశారు అంటూ జై భీమ్ జై బాపు అని నినాదాలతో అంబేద్కర్ కి అంటగడుతున్నారు, ఇక పార్టీ మారే విషయానికి వస్తే ఇప్పటివరకు ఖమ్మం జిల్లాలో ఒక బట్టి విక్రమార్క తప్ప ఇప్పుడు గెలిచిన ఏ ఒక్క నాయకుడు కాంగ్రెస్ పార్టీ కాదు ఇప్పటికీ మూడు నాలుగు పార్టీలు మారి అధికారమే పరమావధిగా సంపాదన ధ్యేయంగా పార్టీలు మారుతూ పదవులు అనుభవిస్తున్నారు, ఇదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోతే ఇప్పుడున్న ఒక్క నాయకుడు కూడా మీ కాంగ్రెస్ పార్టీలో ఉండరు అలాంటి మీరు పొంగులేటి సుధాకర్ రెడ్డి పార్టీ మారటం గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది, అయినా వ్యక్తి కింద పడితే అయ్యో పెద్ద వ్యక్తి కాలుజారి కింద పడ్డాడు అని సింపతీ చూపించలేని మీరు అది అంబేత్కర్ గారే అలా చేశారు అని గొప్ప వ్యక్తికి అంటగట్టడం మీ తెలివికి నిదర్శనం పైనుండి అంబేద్కర్ అన్ని చూస్తూనే ఉన్నారు ఇప్పుడు ఏదో ఒక రోజు కర్మ ఫలాలు తప్పదు, అలా పైశాచిక ఆనందం పొందే మీరు మీ పిచ్చి పరాకాష్టకు చేరింది అనటానికి నిదర్శనం, దీనికి మళ్లీ ఎస్సీ సెల్ అని వాడుకోవటం దుర్మార్గం, పొంగులేటి సుధాకర్ రెడ్డి ఎప్పుడూ అవినీతి చేసే రూపాయి కూడా సంపాదించలేదు, ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎంతో మందికి రాజకీయ జీవితాన్ని ప్రసాదించాడు, ఎంతోమంది యువతని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దాడు, ఎప్పుడు కులం మతాలు చూడలేదు ప్రతి కులంలో ఉన్న వ్యక్తి రాజకీయంగా ఎదగాలని కోరుకున్న ఏకైక వ్యక్తి సుధాకర్ రెడ్డి, ఆయన చాలా సున్నితమైన మనసు కలవారు, అన్న ఆపద అని ఎవరైనా ఆయన గుమ్మం తొక్కితే హక్కున చేర్చుకొని ఆ పని చేసి పెట్టే వ్యక్తి పొంగిలేటి సుధాకర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి చాలా మంచి మనసున్న వ్యక్తి ఆయన గురించి మీరు మాట్లాడిన మాటలు ఇవ్వాల మీకు ఆనందాన్ని తెప్పించవచ్చు కాకపోతే శ్రీ అంబేద్కర్ కూడా మీరు మాట్లాడిన మాటలకు ఎంతో బాధపడి ఉంటారు., అయినా ముక్కి మూలిగి మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాబోవు రోజుల్లో మీలాంటి శు నకానందం పొందే బ్యాచ్ వల్ల ఆ మూడు రాష్ట్రాలు కూడా అధికారం కోల్పోవడం పక్క రాసి పెట్టుకోండి ఇవాళ అధికారం ఉంది కదా అన్న అడ్డదిడ్డంగా మాట్లాడటం మంచిది కాదు, రాబోవు రోజుల్లో ఈ అంబేద్కర్ సాక్షిగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కింద పడటం కాదు అంతరించిపోవడం భావితరాలు వాళ్ళు చూస్తారు అని అన్నారు, అంబేద్కర్ కి భారతరత్న అత్యున్నత పురస్కారం ఇచ్చింది భారతీయ జనతా పార్టీ, పార్లమెంటు భవనంలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టింది భారతీయ జనతా పార్టీ, శ్రీ అంబేద్కర్ పేరు మీద ఐదు స్మృతి వనాలు దేశవ్యాప్తంగా నిర్మాణం చేసింది భారతీయ జనతా పార్టీ, ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ గారిని కీర్తించే విధంగా చేసింది భారతీయ జనతా పార్టీ, కానీ కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్ ఎంపీగా పోటీ చేస్తే కాంగ్రెస్ నాయకుల ఇంట్లో పనిచేస్తున్న పని మనిషిని అంబేద్కర్ మీద పోటీ కి నిలబెట్టి అంబేద్కర్ ని ఓడగొట్టింది కాంగ్రెస్ పార్టీ, దేశానికి రాజ్యాంగ నీ రాసిన గొప్ప మహానుభావులు అంబేత్కర్ అనేది చూడకుండా సొంత ప్రయోజనం చూసుకున్నది కాంగ్రెస్ పార్టీ అనేది తెలుసుకోండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, సత్తుపల్లి బిజెపి మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, పర్శ రాంబాబు, మట్ట ప్రసాద్, మంద శివ యాదవ్, మెరుగు శేషగిరిరావు, తెనాలి అశోక్, ఆచంట నాగస్వామి, సుబ్రహ్మణ్యం, మైనార్టీ మోర్చ నాయకులు షేక్ రహీమ్ తుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడిని అభివృద్ధి చేస్తా



**రాయపర్తి/ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):** ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోచమ్మ గుడిని అభివృద్ధి చేస్తానని ఆ ఫౌండేషన్ ఛైర్మెన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని రాగన్నగూడెం గ్రామంలోనీ పోచమ్మ తల్లి గుడి ని సందర్శించి మరమ్మత్తు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, చందు సతీష్,కంది ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ కొరకు సొంతంగా గార్డుల నియామకం



**సత్తుపల్లి/ఏప్రిల్15(జర్నలిస్టు వార్త):** సత్తుపల్లి సింగరేణి క్వార్టర్స్ లో రక్షణ కొరకు సొంతంగా గార్డుల నియామకంచేశారు. మంగళవారం ఇటీవల వరుస చోరీలకు గురైన సింగరేణి క్వార్టర్స్ లోని కుటుంబాలు సొంతంగా సెక్యూరిటీ గార్డుల నియమాకానికి ముందుకు వచ్చారు. సంస్థ నుండి రక్షణకు ఎటువంటి నిధులు సమకూరే అవకాశాలు లేకపోవడంతో 352 కుటుంబాలు ఈ నిర్ణయానికి వచ్చాయి. ఇంటికి కొంత నగదు వసూలు చేసి వచ్చిన నిధులతో సోలార్ పెన్సింగ్,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు పటిష్టమైన భద్రతకు సింగరేణి కుటుంబాలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. త్వరలోనే సింగరేణి సంస్థ సహకారం కోసం జిఎం ను కలవనున్నాయి.





## బాలుడు మీద నుండి దూసుకెళ్లిన లారీ.

### -బాలుడు అక్కడికక్కడే మృతి.




**చెన్నారావుపేట/ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):** లారీ ఢీకొని బాలుడి మృతి చెందిన విషాద ఘటన మంగళవారం చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళ్తే చెన్నారావుపేట మండల పరిధిలోని భూక్య వెంకన్న జ్యోతి వీరికి ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నాడు కూతురు రాజేశ్వరి 10సంవత్సరాలు.కుమారుడు అనిల్ ఇస్కూలుకు వెళ్లి ఇంటికి వచ్చాడు కిరాణా షాపులో కొనుక్కోవడానికి రోడ్డు పక్కనే ఉన్న కిరాణానికి వచ్చాడు..అప్పుడు ఆ బాలుడు కొనుక్కొని వెళ్తున్న సమయంలో లారీ వేగంగా రావడం గమనించిన బాలుడు. లారీ డ్రైవర్ కు అక్కడున్న స్థానికులు హెచ్చరించడంతో బ్రేకు వెయ్యగానే బాలుడికి తగిలి లారీ కింద పడ్డాడు. అప్పుడు ఆ బాలుడు లారీ ఆగడంతో బయటకు వస్తున్న సమయంలో మళ్లీ లారీ డ్రైవర్ పోవడానికి ప్రయత్నించగా అప్పుడు ఆ బాలుడు తలమించి వెనక టైర్లు వెళ్లడంతో తల పగిలి చనిపోవడం జరిగింది. ఇది ఇలా ఉండగా డ్రైవర్ని చితకబాదిన స్థానికులు. ఇప్పుడు ఆ డ్రైవర్ సీరియస్ గా ఉండడంతో స్థానిక ఎస్సై రాజేష్ రెడ్డి సందర్శించిన వెంబడే ఆయన సొంత వాహనంలో ఎక్కించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

## ధర్మసాగర్ గ్రామానికి త్రాగునీటి సమస్యపై

### మిషన్ భగీరథ తో అధికారులతో ప్రత్యేక సమావేశం



ధర్మసాగర్/ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి త్రాగునీరు మిషన్ భగీరథ అధికారులు సరిపోయే విధంగా త్రాగునీరు అందించడం లేదని గ్రామస్తులు ధర్నా చేయడంతో మిషన్ భగీరథ అధికారులు మంగళవారం ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామస్తులు మిషన్ భగీరథ అధికారులకు ధర్మసాగర్ గ్రామంలో గత 8 నెలలు నుండి మిషన్ భగీరథ త్రాగునిటీ కొరత తీవ్రంగా ఉన్నందున పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వేసవి కాలం కావడం తో గ్రామస్తులు మిషన్ భగీరథ అధికారులను అదిస్తున్నా నీరు సరిపోవడం లేదు డై ని ఏర్పాటు చేయడం వలన గ్రామానికి తరిపోయేంత నీరు వస్తలేదని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు . ఈ ఈ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామాంజనేయులు డిప్యూటీ ఇంజనీర్ జీవన్ ప్రకాష్ ఏఅసిస్టెంట్ ఇంజనీర్ సుధ గారు చిన్న డై ని తొలగించి కొంచం పెద్ద డై ని ఏర్పాటు చేస్తాం అని గ్రామస్తులకు నీటి సమస్యని లేకుండా లేకుండా చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడి కృష్ణమూర్తివిగ్రహానికి పూలమాల వేసిన లక్ష్మణ్





**తల్లాడ/ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలోతల్లాడ మాజీ సొసైటీ చైర్మన్ జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహంనికి జెకె నగరం గ్రామ యువకుడు జట్ట లక్ష్మణరావు మంగళవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణమూర్తి బిల్లుపాడు గ్రామంలో హైస్కూల్లో చదువుకున్న విద్యార్థులకు ఆర్థిక సాయం చేసినటువంటి జక్కంపూడి కృష్ణమూర్తి సేవలో మర్చిపోలేనివన్నారు.మండలంలో మరెన్నో సేవలందించిన జక్కంపూడి స్కూల్ పిల్లలకు వాటర్ ట్యాంక్ కట్టి ఇవ్వడం, జక్కంపూడి బాపనయ్య వాటర్ ట్యాంక్ కి నాన్న పేరు పెట్టారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు

## దుబాయ్‌లో హత్యకు గురైన ఇద్దరు

### ఫోన్ చేసి కుటుంబాలకు బండి పరామర్శ

### మృతదేహాలను రప్పించేందుకు కృషి

హైదరాబాద్,ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):పాకిస్తానీ చేతిలో దుబాయిలో దారుణంగా హత్యకు గురైన ప్రేమ్ సాగర్ కుటుంబ సభ్యులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. జరిగిన ఘటనపై ఆరా తీశారు. ప్రేమ్ సాగర్ తోపాటు హత్యకు గురైన నిజామాబాద్ కు చెందిన శ్రీనివాస్ మృత దేహాలను వీలైనంత తొందరగా స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతోపాటు మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు కేంద్ర మంత్రి ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే విదేశీ వ్యవహారాల మంత్రి కార్యాలయంతో మాట్లాడారు. వెంటనే దుబాయిలో హత్యకు గురైన ప్రేమ్ సాగర్, శ్రీనివాస్ మృత దేహాలను స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో విదేశాంగ శాఖ కార్యాలయ అధికారులు సైతం దుబాయి అధికారులతో మాట్లాడారు. వీలైనంత తొందరలో ఆయా మృత దేహాలను స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు ఎప్పటికప్పుడు విదేశాంగ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని హోంమంత్రిత్వ శాఖ అధికారులను ఆదేశించారు.

---------------

## నేటినుంచి జపాన్ పర్యటనకు సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటన కు బయల్దేర నున్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల ప్రతినిధి బృందం సీఎం వెంట వెళ్లనున్నారు. ఏప్రిల్ 16 నుంచి 22 వరకు తెలంగాణ ప్రతినిధుల బృందం జపాన్ లో పర్యటించనుంది. టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హీరోషిమా లో ముఖ్యమంత్రి బృందం పర్యటించనుంది. ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ను ప్రారంభిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఆ దేశానికి చెందిన ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు, పలువురు ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం సమావేశ మవుతుంది. రాష్ట్రంలో పెట్టు-బడులు, పారిశ్రామిక సాంకేతిక సహకారంపై ప్రధానంగా చర్చలు జరుపనున్నారు.

-------------

## ఇందిరమ్మ లబ్దిదారులకు శుభవార్త

### తొలివిడతలో 12 మందికి చెక్కుల పంపిణీ



హైదరాబాద్,ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల కలను సాకారం చేసే దిశగా మరో అడుగు వేసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి విడతలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం 12 మంది లబ్ధిదారులకు లాంఛనంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రూ. 20.19 కోట్లను 2,019 మంది లబ్ధిదారులకు విడుదల చేశారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మొదటి విడతలో 70,122 ఇళ్లను మంజూరు చేసిన ప్రభుత్వం, ఇందులో బేస్‌మెంట్ నిర్మాణం పూర్తి చేసుకున్న 2,019 మందికి ఈ నిధులను అందించింది. ఇప్పటివరకు 13,500 ఇళ్లు గ్రౌండింగ్ పక్రియను పూర్తి చేసుకున్నాయి. ఈ పథకం ద్వారా పేదలకు సొంత ఇల్లు అనే కలను సులభతరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని తెలిపారు. బేస్‌మెంట్, గోడలు లేదా శ్లాబ్ నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులు అధికారుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదు. మీరే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే, డబ్బులు నేరుగా మీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ వినూత్న విధానం లబ్ధిదారులకు సమయం ఆదా చేయడమే కాక, నిధుల విడుదల పక్రియను వేగవంతం చేస్తుందని అంటున్నారు. ఇళ్ల నిర్మాణం విషయంలో కొన్ని మార్గదర్శకాలను కూడా మంత్రి వివరించారు. లబ్ధిదారులు కనీసం 400 చదరపు అడుగులు, గరిష్టంగా 600 చదరపు అడుగుల లోపు ఇంటిని నిర్మించుకోవాలి. ఇది లబ్ధిదారులకు సౌకర్యవంతమైన, సమర్థవంతమైన గృహాలను అందించడంలో సహాయపడుతుందని పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుకుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లక్షలాది కుటు-ంబాలకు సొంత ఇల్లు అనే కలను సాకారం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కారు పనిచేస్తోంది. ఈ పథకం రాష్ట్రంలో గృహ నిర్మాణ రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తుందని, లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అంతా ఆశిస్తున్నారు

# కెసిఆర్ ఆదేశాలతోనే కొత్త పలుకులు

**ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో బిఆర్ఎస్ నేతలు**

**ప్రభుత్వం చేసే మంచి పనులు జీర్ణించుకోలేని గులాబీనేతలు**

**ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై పొంగులేటి ఆగ్రహం**



హైదరాబాద్,ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):
కాంగ్రెస్ పార్టీకి, ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజలు మద్దతిచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలని పలువురు కోరుతున్నారంటూ భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వారం నుంచే అధికార దాహంతో కూల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీలు, మతాలు, కులాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. అర్హులైన అందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే జీవోను విడుదల చేశామన్నారు. 'భూభారతి' వచ్చాక కొత్త ప్రభాకర్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతంలో అక్రమంగా భూములు కొల్లగొట్టారు. వాటిని భూభారతి ద్వారా ప్రభుత్వం తిరిగి తీసుకుంటుంది. అందుకే ఆయన భయాందోళనకు గురవుతున్నారు. కేసీఆర్ సూచన మేరకే ప్రభాకర్‌రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారు. 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని భారాస నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. భూభారతితో పేదల ఆస్తులను తిరిగి పేదలకు పంచుతాం. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలుస్తామని పగటి కలలు కంటున్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి కేసీఆర్ ఆత్మ. ఈ ప్రభుత్వంపై మొదటి నుంచి కుట్రలు జరుగుతున్నాయి. వెంటనే సీఎం అయిపోవాలని తండ్రి, కుమారుడు చూస్తున్నారని పొంగులేటి వ్యాఖ్యానించారు. భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖండించారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలనే యత్నాన్ని కుట్రకోణంగా భావిస్తున్నామన్నారు. ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరతామని చెప్పారు. కుట్రకోణం ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ

## సిటిజన్‌గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో శ్రీధర్ బాబు




హైదరాబాద్,ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త): గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను మంత్రి ప్రారంభించిన సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. దిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. ఈ క్రమంలో తెలంగాణ దేశంలో 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగేందుకు చేస్తున్న ప్రయత్నానికి దోహదపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం బలమైన ప్రభుత్వ ప్రైవేటు- భాగస్వామ్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. అమెజాన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జాతీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటు-ంది. పెట్టు-బడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని శ్రీధర్‌బాబు అన్నారు. అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ సేవల దిగ్గజం సిటిజన్ ఫైనాన్షియల్ గ్రూప్ తాజాగా హైదరాబాదులో టెక్ కంపెనీ కాగ్నిజెంట్ తో జతకట్టి తన గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాదులోని కాగ్నిజెంట్ క్యాంపస్ లోపలే ఉంటుందని కంపెనీ పేర్కొంది. వాస్తవానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా వర్క్ చేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ జీసీసీ ఏర్పాటు- ద్వారా మార్చి 2026 నాటికి కొత్తగా 1000 హై వ్యాల్యూ కలిగిన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని వెల్లడించాయి. ఈ సెంటర్ బ్యాంకింగ్ సంస్థలకు రానున్న కాలంలో థర్డ్ పార్టీ సంస్థలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని జీసీసీ పేర్కొంది.

# పోలవరంలో నేడు కేంద్రబృందం పర్యటన

## డయాఫ్రమ్ వాల్ నాణ్యతను పరిశీలించనున్న నిపుణులు



ఏలూరు,ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త): నేటినుంచి పోలవరంలో కేంద్ర నిపుణుల బృందం పర్యటించనుంది. గ్యాప్-1, గ్యాప్-2 ప్రాంతాల్లో నిర్మిస్తున్న డయాఫ్రమ్ వాల్ పనుల నాణ్యత ఈ బృందం పరిశీలించనుంది. అల్లూరి జిల్లా దండంగి గ్రామం వద్ద స్పిల్‌వే సమీపంలో ఉంచిన మట్టి నిల్వల నుంచి శాంపిల్స్ సైతం సేకరించనున్నారు. ఈ బృందంలో కేంద్ర మెటీరియల్ అండ్ సాయిల్ రిసెర్చ్ సెంటర్ నిపుణులు బి.సిద్ధార్థ్ హెడావో, సైంటిస్టు, ఏఆర్వో విపుల్ కుమార్ గుప్తాలు ఉన్నారు. త్వరలోనే మరోసారి ప్రాజెక్టు ప్రాంతంలో విదేశీ నిపుణుల బృందం కూడ పర్యటనకు రానుంది. అయితే, పోలవరం పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటికే కొత్తగా నిర్మిస్తున్న డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను కాంట్రాక్టు సంస్థలు వేగవంతం చేశాయి. గ్యాప్-1, గ్యాప్-2 ప్రాంతాల్లో నిర్మిస్తున్న డయాఫ్రమ్ వాల్ నిర్మాణంలో తీసుకుంటు-న్న జాగ్రత్తలను కేంద్ర నిపుణుల బృందానికి వివరించనున్నారు. తన హాయంలోనే ఈ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ప్రాజెక్టు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.

## హెలికాప్టర్ విండో షీల్డ్‌కు క్రాక్ ఘటనపై

# విచారణకు ఆదేశించిన ప్రభుత్వం



అమరావతిఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):: శ్రీ సత్యసాయి జిల్లాలోని రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి సమీపంలో మాజీ ముఖ్యమంత్రి, వైస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన హెలికాప్టర్ విండో షీల్డ్ కు ఎయిర్ క్రాక్ ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ సంఘటనపై మరిన్నీ వివరాలు తెలియజేయాలని పైలెట్, కోపైలెట్ కు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. దీనికి సంబంధించి 16న విచారణకు హాజరు కావాలని చెప్పినట్లు తెలుస్తుంది. రెండు రోజుల క్రితం నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. అయితే, రామగిరిలోని పాపిరెడ్డిపల్లిలో టీడీపీ నేతల దాడుల్లో మరణించిన వైసీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి బెంగళూరు నుంచి ప్రత్యేక హెలీకాప్టర్ లో వైఎస్ జగన్ రామగిరి వెళ్లారు. లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించిన తర్వాత తిరుగు ప్రయాణంలో జగన్ హెలికాప్టర్ లో సాంకేతిక సమస్య ఏర్పడింది. దీంతో రోడ్డు మార్గంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ కారులో తిరిగి వెళ్లి పోయారు.

# అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం

**మే 2న రానున్న ప్రధాని మోడీ**

**మంత్రులు పనితీరు మార్చుకోవాల్సిందే**

**కేబినేట్ భేటీ తరవాత మంత్రులతో చంద్రబాబు**



అమరావతి,ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి పునఃనిర్మాణంపై పరత్యేక దృష్టిసారించింది.. ఇప్పటికే పలు రకాల పనులకు సీఆర్డీఏ అథారిటీ, ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాయి.. అయితే, గతంలో అమరావతి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోడీ.. ఇప్పుడు, అమరావతి పునఃనిర్మాణానికి కూడా రాబోతున్నారు.. మే 2వ తేదీన అమరావతిలో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన కొనసాగనుంది.. అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా మోడీ పర్యటన ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు తెలిపారు.. మూడేళ్లలో శాశ్వత సచివాలయం, అసెంబ్లీ , హైకోర్టు, రహదారులు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు ఇంఛార్జ్ మంత్రుల పర్యటనల్లో మూడు పార్టీల నేతల భాగస్వామ్యం ఉండాలని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు నాయుడు.. రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.. రెవెన్యూ సమస్యల్లో పోలీసుల జోక్యం అంశాలను పరిష్కరించాలన్న సీఎం. సూర్యఘర్ పథకం అమలు మరింత వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు.. వచ్చే నెల 2వ తేదీన ఏపీకి ప్రధాని నరేంద్ర మోడీ వస్తారని ఈ సందర్భంగా మంత్రులకు వివరించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కాగా, కేబినెట్ భేటీ- ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కొన్ని విషయాల్లో ఎన్నిసార్లు చెప్పినా మార్పు రాదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. తిరుపతిలో గోవుల మృతిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాన్ని తిప్ప కొట్టడంలో మంత్రులు వైఫల్యం చెందారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడా అమలు చేయలేని సంక్షేమ కార్యక్రమాలు మనం అమలు చేస్తుంటే.. ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు విఫలం అవుతున్నారని దుయ్యబట్టారు.. జిల్లాలు యూనిట్‌గా తీసుకొని పార్టీ.. ప్రభుత్వం.. మంత్రులు సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలన్నారు.. అంతేకాదు.. ఎన్నిసార్లు చెప్పినా మంత్రుల తీరిలో మార్పు రావడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు.. వ్యక్తిగత కార్యదర్శులు, వోఎస్‌డీలు చేస్తున్న తప్పులు ప్రభుత్వంపై పడుతున్నాయి.. వాటిని సరిదిద్దుకోవాలని హెచ్చరించారు సీఎం చంద్రబాబు.

## ఆరేళ్ల కనిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం... ఊరటనిచ్చిన మార్చి

ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):
దేశ ప్రజలకు కాస్త ఊరట లభించింది. రిటైల్ ద్రవ్యోల్బణం దాదాపు ఆరేళ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ప్రధానంగా కూరగాయలు, ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాల ధరలు తగ్గడంతో మార్చి నెలలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 3.34 శాతంగా నమోదైంది. ఇది ఫిబ్రవరిలో 3.61 శాతంగా, గతేడాది (2024) మార్చిలో 4.85 శాతంగా ఉంది.తాజా గణాంకాల ప్రకారం, 2019 ఆగస్టు నెలలో నమోదైన 3.28 శాతం తర్వాత రిటైల్ ద్రవ్యోల్బణం ఇంత తక్కువ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం కూడా గణనీయంగా తగ్గింది. ఫిబ్రవరిలో 3.75 శాతంగా ఉన్న ఆహార ద్రవ్యోల్బణం మార్చిలో 2.69 శాతానికి దిగివచ్చింది. గతేడాది మార్చిలో ఇది ఏకంగా 8.52 శాతంగా ఉండటం గమనార్హం. కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి ప్రొటీన్ ఆధారిత ఉత్పత్తుల ధరలు తగ్గడమే ఇందుకు ప్రధాన కారణంగా అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.మరోవైపు, టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం కూడా మార్చిలో తగ్గుముఖం పట్టింది. ఆరు నెలల కనిష్ఠ స్థాయికి చేరుతూ మార్చిలో టోకు ద్రవ్యోల్బణం 2.05 శాతంగా నమోదైంది. ఫిబ్రవరిలో ఇది 2.38 శాతంగా ఉంది. గతేడాది మార్చిలో టోకు ద్రవ్యోల్బణం కేవలం 0.26 శాతంగా నమోదైంది. కూరగాయలు, బంగాళాదుంపలు, ఇతర ఆహార పదార్థాల ధరలు తగ్గడం టోకు ద్రవ్యోల్బణం తగ్గడానికి దోహదపడింది.

# వితంతు పునర్వివాహం కోసం పోరాడిన మహానుభావుడుకందుకూరి వీరేశలింగం పంతులు

## నేడు సంఘసంస్కర్త వీరేశలింగం పంతులు జయంతి



రాజమండ్రి,ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త):
కందుకూరి వీరేశలింగం పంతులు ఎన్నో సామాజిక రుగ్మతలను నిలదీశారు. వాటిని అడ్డుకున్నారు. ప్రజల్లో ఉన్న మూఢాచారాలను నిలదీసారు. తనవంతుగా సంస్కరణలతో ముందుకు సాగారు. వింతతు వివాహాలను ప్రోత్సహించి సమజాంలో ఆడపిల్లలకు రోణగా నిలిచారు. వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16 న రాజమండ్రిలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు జన్మించారు. వీరి పూర్వీకులు ఇప్పటి ప్రకాశం జిల్లా లోని కందుకూరు గ్రామం నుండి రాజమండ్రికి వలస వెళ్ళడం వలన వారికి ఈ ఇంటి పేరు స్థిరపడిపోయింది. ఆయన సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. సాహితీ వ్యాసారంగంలో ఎక్కువగా కృషి చేసాడు. తెలుగు జాతికి నవయుగ వైతాళికుడుగా ప్రసిద్ది. వీరేశలింగం స్త్రీవిద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు కూడా. అంటరాని కులాలకు చెందిన పిల్లలను కూడా చేర్చుకుని మిగతా పిల్లలతో కలిపి కూర్చోబెట్టేవాడు. వారికి ఉచితంగా చదువు చెప్పడంతో పాటు పుస్తకాలు, పలకా బలపాలు కొనిచ్చేవాడు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని ప్రచారం చేయటమే కాకుండా ఎన్ని కష్టాలెదురైన ఆచరణలో పెట్టాడు. వీరేశలింగానికి నాలుగేళ్ళ వయసులో తండ్రి చనిపోయాడు. పెదతండ్రి, నాయనమ్మల పెంపకంలో అల్లారుముద్దుగా పెరిగాడు. ఐదో యేట బడిలో చేరి, బాలరామాయణం, ఆంధ్ర నామ సంగ్రహం, అమరం, రుక్మిణీ కళ్యాణం, సుమతీ శతకం, కృష్ణ శతకం మొదలైనవి నేర్చుకున్నాడు. పన్నెండో యేట రాజమండ్రి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు చదువులో చేరాడు. చిన్నప్పటినుండి, అన్ని తరగతులలోనూ, ప్రథమ శ్రేణిలోనే ఉండేవాడు. తన పదమూడో యేట బాపమ్మ (కందుకూరి రాజ్యలక్ష్మమ్మ) అనే ఎనిమిదేళ్ళ అమ్మాయితో బాల్యవివాహ మయింది. పెరిగి పెద్దయ్యాక వీరేశలింగం ఇటువంటి దురాచారాల నిర్మూలనకే కృషి చేసాడు. చదువుకునే రోజుల్లో కేశుబ్ చంద్ర సేన్ రాసిన పుస్తకాలు చదివి ప్రభావితుడయ్యాడు. విగ్రహారాధన, పూజలు మొదలైన వాటి మీద నమ్మకం తగ్గడమే కాక, దయ్యాలు, భూతాలు లేవనే అభిప్రాయానికి వచ్చాడు. ప్రజలకు అది నిరూపించడానికి అర్ధరాత్రి శ్మశానానికి వెళ్ళేవాడు. ఉపాధ్యాయుడిగా పిల్లలకు పాఠాలతో పాటు, సంఘ సంస్కరణ భావాలను బోధించాడు. సమాజంలోని దురాచారాలపై తన భావాలను వ్యాప్తి చెయ్యడానికి 1874 అక్టోబరులో వివేకవర్ధని అనే పత్రికను ప్రారంభించాడు. ఆంధ్ర దేశంలో బ్రహ్మసమాజం స్థాపించాడు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయింది. సమాజ సేవ కొరకు హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేసాడు. 25 సంవత్సరాల పాటు రాజమండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పనిచేసాడు. ఆయన 130 కి పైగా గ్రంథాలు వ్రాసాడు. అన్ని గ్రంథాలు వ్రాసిన వారు తెలుగులో అరుదు. రాజశేఖర చరిత్ర అనే నవల, సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఆయన రచనలలో ప్రముఖమైనవి. అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. బడి పిల్లల కొరకు వాచకాలు వ్రాసాడు. స్వీయ చరిత్ర వ్రాసాడు. ఆంధ్ర కవుల చరిత్రను కూడా ప్రచురించాడు.

# పెరుగుతున్న విద్యుత్ వినియోగం

**మండుటెండలతో అధిక వాడకం**



అమరావతి,ఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త): ఎపిలో ఇటీవల విద్యుత్ కోతల కారణంగా ఉత్పత్తి కూడా తగ్గడంతో సరఫరాలో తీవ్రిబ్బందులు తప్పడం లేదు. నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సదరన్ డిస్కం పరిధిలోని జిల్లాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. గతేడాది మార్చితో పోల్చుకుంటే ఈ ఏడాది మార్చిలో యూనిట్లు అధికంగా వినియోగించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగు తూ వచ్చాయి. మార్చిలో గణనీయంగగా పెరిగిన ఎండలతో ఇనియోగం ఆ మేరకు పెరిగింది. దీంతో ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెంచారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే పనిలో ఉన్నారు. కోతలతో పాటు వినియోగం తగగ్గించాలని సూచిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగినందున గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచకపోతే సరఫరాలో ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. గతంలో ఎన్నడూ ఇంతగా వినియోగంలేదని విద్యుత్‌శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, సరఫరా బాగానే ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను తగినంతగా పెంచుకోకుంటే అవి తరచూ పేలిపోయే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర వేడి కొనసాగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడానికే భయపడుతున్నారు. కోస్తా, రాయలసీమల్లో పలు చోట్ల 40 డిగ్రీలకు చేరువవుతోంది. మరో రెండుమూడు రోజులు ఎండ తీవ్రత పెరగనుందని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పుడే ఇలా ఉంటే ఇక మే నెలలో ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ రోడ్లపై జనసంచారం కనిపించట్లేదు. భూగర్భజలాలు అడుగంటడం, భూతాపం పెరిగిపోవడంతో మంచినీటిసమస్య కూడా అధికం అవుతున్నది. బోర్లువేసి నీటిసమస్య కొంత తగ్గించాలని భావించినా ఎంత లోతుకు తవ్వినా నీళ్లు రాని పరిస్థితులు దాపురించాయి. వేసవి తాపంనుంచి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వాలపరంగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. రాష్ట్రంలోని జలాశయాల్లో కూడా నీటివనరులు వేసవి తాపానికి ఆవిరి అవుతున్నాయి. మండుతున్న ఎండలు అటు శారీరక అస్వస్థతలు పెంచడంతో పాటు ప్రజల దాహార్తిని కూడా పెంచుతున్నాయి. ఉష్ణోగ్రతకు పక్షులు, పశువులు అసువులు బాస్తున్నాయి. ఉదయం పదిగంటలు దాటినప్పటినుంచీ రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉష్ణోగ్రత ప్రభావం, వడగాడ్పులు తీవ్రతరం కావడంతో రాష్ట్రంలో రేడియేషన్ ప్రభావం కూడా పెరుగుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# నిర్దోషి అయితే కాకాణి ఎందుకు పారిపోయినట్లు?

## మోహిల్ ఛోక్సీని మించిన మోసగాడు కాకాణి -మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్



నెల్లూరుఏప్రిల్15(జర్నలిస్ట్ వార్త): మాజీ మంత్రి కాకణి గోవర్ధన్ రెడ్డి మోసాలకు వ్యతిరేకంగా పోరాడిన తనపై అక్రమ కేసులు పెట్టించారని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. తాను నిర్ధోషినని చెప్పుకునే కాకణి నెల్లూరు నుంచి ఎందుకు పారిపోయారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. కరోనా ఆనందయ్య మందు కేసులో మంగళవారం నెల్లూరు రైల్వే కోర్టుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. నర్మదా రెడ్డి ఆనందయ్య మందును ఆన్‌లైన్లో అమ్మకాలు పెట్టారని చెప్పారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాకణి లాంటి పనికిమాలిన వ్యక్తులను మంత్రులుగా, జిల్లా అధ్యక్షుడిగా జగన్ చేశారని మండిపడ్డారు. వైఎస్ భారతి గురించి మాట్లాడిన టీడీపీ నాయకులను పార్టీ నుంచి తీసేసిన నేత చంద్రబాబు అని చెప్పారు. వల్లభనేని వంశీ, కాకణి లాంటి నేతలు ఇళ్లల్లో ఆడవాళ్లను తిడితే జగన్ అసెంబ్లీలో నవ్వుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెహుల్ చొక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మోసగాడు, బాంబు బ్లాస్టింగ్ కేసులో ఉన్నా వారిని సైతం పోలీసులు పట్టుకున్నారని.. కానీ కాకణి మాత్రం పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారంటే అంతకుమించిన ఘనుడు కాకణి అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాకణి తన మీద 17 కేసులు పెట్టించారని అన్నారు. తాను కాకణిపై చేస్తున్న విమర్శలకు తనను, తన తల్లిదండ్రులను సైతం అసభ్యంగా తిట్టారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను కాకాని తిట్టించిన వైసిపీ మాజీ ఎమ్మెల్యే భాషా, ఎమ్మెల్సీలను ఇలానే తిట్టిస్తాను బరిస్తారా అని ప్రశ్నించారు. పట్టపగలు అనుమతులు లేకుండా క్వాడ్జిని కాకణి దోచుకున్నారని ఆరోపించారు. రౌడీలు, హిజ్రాలను పంపి తనను బద్నామ్ చేయాలని చూశారని అన్నారు. అలాంటి వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా పెట్టిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచించాలని అన్నారు. తప్పుచేసిన కాకణి పోలీసులకు దొరకకుండా పారిపోయి తిరుగుతున్నారని ఆరోపించారు. మీడియా ముందు మాట్లాడే వైసీపీ నేతలు.. కాకణి తప్పు చేయకపోతే పోలీసులకు అప్పగించాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ విసిరారు. కాకణి చేసిన పాపాలకు తానే అనుభవిస్తున్నాడని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తన మీద కాకణి తప్పుడు కేసులు పెడితే పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు సహకరించానని తెలిపారు. కాకాణి, వంశీ వంటి నేతలను జగన్ అదుపు చేయలేదని.. అందుకే వైసీపీ 11 సీట్లకు మాత్రమే పరిమితమైందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. 61వేల టన్నుల క్వార్ట్జ్ అక్రమంగా తవ్వేశారని 2003లోనే మైనింగ్ అధికారులు ఫిర్యాదు చేశారని.. అప్పట్లో పోలీసులు పట్టించుకోలేదన్నారు. నేదురుమల్లి, ఆనం బ్రదర్స్‌తో తాను ధీటు-గా పోరాడానని గుర్తుచేశారు. ఎన్నడూ లేని విధంగా కాకాణి తనపై 17 అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. తాను ధీటు-గా ఎదుర్కొన్నానని..కాకాణిలా పారిపోలేదని.. పోలీసులకు సహకరించానని తెలిపారు. వైసీపీ నేతలు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇది బౌలర్లమ్యాచ్...

## స్వల్ప స్కోరును కాపాడుకున్న కింగ్స్

## చాహల్ చమక్ జూ కోల్‌కతాకు భంగపాటు





చండీగఢ్: ధనాధన్ ఫార్మాట్‌లో నిజంగా ఇది అద్భుతమే. 200కి పైగా స్కోర్లు చేసినా గెలవడంపై సందేహాలు నెలకొన్న వేళ.. లోస్కోరింగ్ థ్రిల్లర్ అభిమానులను ఉర్రూతలూగించింది. తమ చివరి మ్యాచ్‌లో 245 పరుగులు బాదినా పంజాబ్ కింగ్స్ ఓడిన విషయం తెలిసిందే. కానీ మంగళవారం కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 111 రన్స్ మాత్రమే సాధించి.. తమ బౌలర్ల ప్రతిభతో కాపాడుకున్న తీరు మాత్రం ఔరా.. అనిపించక మానదు. భీకర బ్యాటింగ్ లైనప్ కలిగిన కేకేఆర్‌కు ముకుతాడు వేసిన స్పిన్నర్ చాహల్ (4/28) గేమ్‌చేంజర్‌గా నిలిచాడు. చివర్లో రస్సెల్ (17) కాస్త భయపెట్టినా పంజాబ్ 16 పరుగుల తేడాతో అపూర్వ విజయం దక్కించుకుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 15.3 ఓవర్లలో 111 పరుగులకు కుప్పకూలింది. ప్రభ్‌సిమ్రన్ (15 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 30), ప్రియాన్ష్ ఆర్య (12 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సర్‌తో 22), శశాంక్ సింగ్ (17 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్‌తో 18) మాత్రమే రాణించారు. ఆ తర్వాత ఛేదనలో కోల్‌కతా 15.1 ఓవర్లలో 95 పరుగులకే కుప్పకూలింది. రఘువంశీ (37), రహానె (17) ఆకట్టుకున్నారు. జాన్సెన్‌కు మూడు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా చాహల్ నిలిచాడు.

పంజాబ్ మాయ: 112 పరుగుల ఛేదనను కోల్‌కతా సునాయాసంగా ముగిస్తుందనే అంతా భావించారు. కానీ పంజాబ్ బౌలర్లు కూడా అదరగొట్టారు. ముఖ్యంగా స్పిన్నర్ చాహల్ కేకేఆర్‌ను బెదరగొట్టాడు. తొలి రెండు ఓవర్లలో ఓపెనర్లు నరైన్ (5), డికాక్ (2) వికెట్లను కోల్పోవడంతోనే పంజాబ్ విజయంపై ఆశలు పెరిగాయి. కానీ రఘువంశీ, రహానె నిలకడగా ఆడడంతో కోల్‌కతా గెలుపుపై ఎవరికీ సందేహం కలుగలేదు. ఇద్దరూ ఎలాంటి ఇబ్బంది లేకుండా బౌండరీలతో ముందుకు సాగారు. అయితే 8వ ఓవర్‌లో రహానెను చాహల్ ఎల్బీ చేయడంతో ఒక్కసారిగా మ్యాచ్ మలుపు తిరిగింది. వాస్తవానికి రహానె రివ్యూ కోరుకుంటే ఫలితం అతడికి అనుకూలంగానే వచ్చేది. ఇక ఆ తర్వాత పంజాబ్ బౌలర్ల హవా సాగింది. ధాటిగా ఆడుతున్న రఘువంశీని కూడా చాహల్ అవుట్ చేయగా, వెంకటేశ్ అయ్యర్ (7)ను మాక్స్‌వెల్ ఎల్బీ చేయడంతో కేకేఆర్‌లో వణుకు ఆరంభమైంది. దీనికి తోడు చాహల్ ఒకే ఓవర్‌లో రింకూ (2), రమణ్‌దీప్ (0)లను అవుట్ చేసి ఒక్కసారిగా ఆశలు రెట్టింపు చేశాడు. ఓ దశలో కేకేఆర్ 79/8 స్కోరుతో నిలిచింది. అప్పటికి 42 బంతుల్లో 33 పరుగులు కావాల్సి ఉండగా.. 14వ ఓవర్‌లో రస్సెల్ విరుచుకుపడ్డాడు. అప్పటివరకు మూడు ఓవర్లలో నాలుగు వికెట్లు తీసిన చాహల్ ఈ ఓవర్‌లో 6,6,4తో 16 రన్స్ సమర్పించుకున్నాడు. దీంతో కేకేఆర్‌పై ఒత్తిడి తగ్గడంతో పంజాబ్ ఆశలు గల్లంతే అనిపించింది. అయినా పట్టు విడువకుండా 15వ ఓవర్‌లో అర్ష్‌దీప్ మెయిడిన్ వికెట్ తీయగా.. ఆ వెంటనే రస్సెల్‌ను జాన్సెన్ బౌల్డ్ చేయడంతో స్టేడియంలో పంజాబ్ సంబరాలు మిన్నంటాయి.

వికెట్లు టపటపా..: బ్యాటింగ్‌కు అనుకూలిస్తుందనుకున్న పిచ్‌పై కోల్‌కతా బౌలర్లు అద్భుతం చేశారు. భారీ స్కోరు ఆలోచనలో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పంజాబ్ కింగ్స్ జట్టు వీరి ధాటికి ఉక్కిరిబిక్కిరైంది. తమ చివరి మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌పై 245 రన్స్ సాధించిన కింగ్స్ ఈసారి ఓ దశలో వంద పరుగులకైనా చేరుతుందా? అనిపించింది. మొదట ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్, ప్రియాన్ష్ ఆర్య ఆడిన తీరుకు.. ఆ తర్వాత మైదానంలో వికెట్ల జాతరకు సంబంధం లేకుండా పోయింది. ప్రతీ బ్యాటర్ భారీ షాట్లకు వెళ్లి మూల్యం చెల్లించుకున్నారు. 36 పరుగుల వ్యవ?ధిలోనే పంజాబ్ చివరి ఆరు వికెట్లను కోల్పోవడం గమనార్హం. ఎనిమిదో నెంబర్ బ్యాటర్ శశాంక్ సింగ్ (18) కాస్త పోరాడినా అది కూడా కాసేపే అయ్యింది. రెండో ఓవర్‌లో ప్రియాన్ష్ రెండు ఫోర్లతో టచ్‌లోకి రాగా.. తర్వాతి ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్ వరుసగా 4,6,4, ఆర్య 4తో పేసర్ వైభవ్ అరోరా 20 పరుగులిచ్చుకున్నాడు. ఆ సమయంలో 3 ఓవర్లలోనే 33 పరుగులతో అత్యంత పటిష్ఠంగా కనిపించిన కింగ్స్ జట్టు ఆ తర్వాత పేకమేడలా కుప్పకూలింది. నాలుగో ఓవర్‌లో ప్రియాన్ష్, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (0)ల వికెట్లు పడగొట్టి పేసర్ హర్షిత్ పంజాబ్‌ను తొలి దెబ్బ కొట్టాడు. ఆ వెంటనే ఇన్‌గ్లిస (2)ను వరుణ్ అవుట్ చేయగా.. ఆరో ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్ రెండు సిక్సర్లతో ధాటిని కనబర్చాడు. కానీ అదే ఓవర్ ఆరో బంతికి హర్షిత్‌కే ప్రభ్‌సిమ్రన్ చిక్కడంతో పవర్‌ప్లేలో పంజాబ్ 55/4తో కష్టాల్లో పడింది. ఆ తర్వాత స్పిన్నర్లు వరుణ్, సునీల్ నరైన్ చకచకా వికెట్లు తీయడంతో ఓ దశలో 86 పరుగులకే 8 వికెట్లు కోల్పోయింది. ఇలాంటి పరిస్థితిలో శశాంక్–బార్లెట్ (11) మధ్య తొమ్మిదో వికెట్‌కు 23 పరుగులు జత చేరడంతో స్కోరు వంద దాటింది. కానీ 16వ ఓవర్‌లోనే వీరిద్దరూ అవుట్ కావడంతో పంజాబ్ ఆట ముగిసింది.

## 11ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసిన ధోనీ



2025 ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మళ్లీ విజయం రుచి చూసింది. వరుసగా ఐదు ఓటముల తర్వాత, సోమవారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పైతో జరిగిన మ్యాచ్‌లో చెన్నై నెగ్గింది. లఖ్‌నవూ నిర్దేశించిన 167 పరుగుల టార్గెట్‌ను చెన్నై 19.3 ఓవర్లలోనే 5వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ క్రమంలోనే సీఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఖాతాలో అరుదైన రికార్డు చేరింది. ఈ మ్యాచ్‌లో 7వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి ధనాధన్ ఇన్నింగ్స్‌తో వింటేజ్ ధోనీని గుర్తుచేశాడు. 11 బంతుల్లోనే 26 పరుగులు (4 ఫోర్లు, 1 సిక్స్) తో ఔరా అనిపించాడు. అలా చెన్నై విజయంలో ధోనీ కీలక పాత్ర పోషించిన ధోనీకి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ లభించింది. ఈ క్రమంలోనే మహీ ఐపీఎల్‌లో 11 ఏళ్ల రికార్డును తిరగరాశాడు. ఐపీఎల్ చరిత్రలో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకున్న అతిపెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. సోమవారం మ్యాచ్ నాటికి ధోనీ వయసు 43 సంవత్సరాల 280 రోజులు. ఈ క్రమంలోనే మాజీ ప్లేయర్ ప్రవీణ్ తాంబే రికార్డును బ్రేక్ చేశాడు. అతడు 2014 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ, కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై మ్యాచ్‌లో 42 సంవత్సరాల 208 రోజుల్లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ గెలుచుకున్నాడు.కాగా, ఐపీఎల్‌లో ధోనికి ఇది 18వ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు. 2175 రోజుల తర్వాత ధోనీ ఈ అవార్డు అందుకున్నునాడు. చివరిసారిగా ధోనీ 2019లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో ఈ అవార్డు గెలుచుకున్నాడు.

## మల్లీశ్వరిని చూసిదేశం గర్విస్తోంది

### ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ ట్వీట్

వెయిట్‌లిఫ్టర్‌గా కరణం మల్లీశ్వరి సాధించిన విజయాలను చూసి దేశం గర్విస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యువ అథ్లెట్లకు మార్గనిర్దేశనం చేసేందుకు ఆమె చేసిన ప్రయత్నాలు ప్రశంసనీయమని మంగళవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. యమునానగర్ పర్యటన సందర్భంగా ఒలింపిక్ పతక విజేత కరణం మల్లీశ్వరితో భేటీ అయినట్టు మోదీ తెలిపారు.



## భారత్- బంగ్లాదేశ్ మధ్య వన్డే సిరీస్

### షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ

టీమ్‌ఇండియా ప్లేయర్లంతా ప్రస్తుతం ఐపీఎల్‌లో బిజీగా ఉన్నారు. మరో నెల రోజుల పాటు ఫ్రాంచైజీ లీగ్‌లోనే మన ఆటగాళ్లు ఉర్రూతలూగించనున్నారు. అయితే ఈ టోర్నమెంట్ తర్వాత భారత్ ఆయా దేశాలతో మూడు ఫార్మాట్ల క్రికెట్ ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగానే ఆగస్టులో బంగ్లాదేశ్‌లో పర్యటించనుంది. ఈ టూర్‌లో వైట్ బాల్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ తాజాగా ఈ పర్యటన షెడ్యూల్ ప్రకటించింది. ఈ పర్యటనలో ఆతిథ్య బంగ్లాదేశ్‌తో టీమ్‌ఇండియా వన్డే, టీ20 సిరీస్‌ల్లో ఆడనుంది. కాగా, ఇరు దేశాల మధ్య సిరీస్ ఆగస్టు 17న ప్రారంభమై 31న ముగియనుంది. ఇందులో మూడు వన్డేలు, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ పోటీపడనుంది. అయితే ఇంగ్లాండ్ పర్యటన తర్వాత ఈ సిరీస్‌లకు జట్లను ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఐపీఎల్ ముగిసిన వెంటనే భారత్ జట్టు ఇంగ్లాండ్ పయనమవ్వనుంది. జూన్‌లో ప్రారంభం కానున్న ఈ పర్యటనలో భారత్ 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ ఆగస్టు 4న ముగుస్తుంది. ఈ సిరీస్ తర్వాత టీమ్‌ఇండియా బంగ్లాదేశ్‌లో పర్యటించనుంది. ఇదే ఏడాది అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో టీమ్‌ఇండియా వరుసగా వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లతో మూడు ఫార్మట్ల సిరీస్‌లో తలపడనుంది.



**భారత్- బంగ్లాదేశ్ వన్డే షెడ్యూల్**

తొలి వన్డే – ఆగస్టు 17 (మీర్పూర్)
రెండో వన్డే – ఆగస్టు 20 (మీర్పూర్)
మూడో వన్డే – ఆగస్టు 23 (చిట్టగాంగ్)

భారత్– బంగ్లాదేశ్ టీ20 షెడ్యూల్

తొలి టీ20 మ్యాచ్ – ఆగస్టు 26 (చిట్టగాంగ్)
రెండో టీ20 మ్యాచ్ – 29 ఆగస్టు (మీర్పూర్)
మూడో టీ20 మ్యాచ్ – ఆగస్టు 31 (మీర్పూర్)

భారత్– ఇంగ్లాండ్ టెస్టు షెడ్యూల్

తొలి టెస్టు– జూన్ 20 నుంచి 24 వరకు
రెండో టెస్టు– జులై 02 నుంచి –06 వరకు
మూడో టెస్టు– జులై 10 నుంచి– 14 వరకు

## సాత్విక్ జోడీ వచ్చేసింది!

### 'సుదిర్మన్' ఫైనల్స్‌కు భారత జట్టు



న్యూఢిల్లీ: సుదిర్మన్ కప్ ఫైనల్స్‌కు భారత బ్యాడ్మింటన్ జట్టును మంగళవారం ప్రకటించారు. మెగా టోర్నీ ఈనెల 27 నుంచి చైనాలోని గ్జియామెన్‌లో జరుగనుంది. పీవీ సింధు, లక్ష్య సేన్ సారథ్యంలో మొత్తం 14 మందితో కూడిన భారత జట్టు ఈ పోటీల బరిలోకి దిగనుంది. మహిళల డబుల్స్‌లో ఏస్ జంట పుల్లెల గాయత్రి/ట్రీసా భుజం గాయం కారణంగా టోర్నీకి దూరమైంది. ఈ జోడీ గైర్హాజరుతో మహిళల డబుల్స్ బాధ్యతలను యువ జంట ప్రియ/శ్రుతి మోయనుంది. ఇక, గతనెల ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ సందర్భంగా వెన్నునొప్పికి గురైన పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టి మళ్లీ జట్టులోకి వచ్చేసింది. సాత్విక్ జంటకు బ్యాకప్‌గా హరిహరన్/రుబాన్ కుమార్ ద్వయాన్ని ఎంపిక చేశారు. పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్‌తో పాటు వెటరన్ హెచ్ఎస్ ప్రణయ్, మహిళల సింగిల్స్‌లో సింధుతో పాటు అనుపమ, మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల/తనీషా బరిలోకి దిగనున్నారు.

# 5 కోట్లు కట్టండి!

## అజిత్ కొత్త సినిమా టీమ్ కు ఇళయరాజా నోటీసులు...



కోలీవుడ్ స్టార్ అజిత్ హీరోగా ఇటీవల విడుదలైన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం ఊహించని వివాదంలో చిక్కుకుంది. దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజా ఈ సినిమా నిర్మాతలకు తాజాగా లీగల్ నోటీసులు జారీ చేయడం తమిళ సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తన అనుమతి లేకుండా చిత్రంలో పాటలను ఉపయోగించుకున్నారని ఆయన ఆరోపించారు.

గతంలో తాను స్వరపరిచిన మూడు ప్రఖ్యాత గీతాలను 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రంలో తమ నుంచి ఎటువంటి ముందస్తు అనుమతి గానీ, హక్కులు గానీ పొందకుండా రీక్రియేట్ చేసి వాడుకున్నారని ఇళయరాజా నోటీసుల్లో పేర్కొన్నారు. ఇది కాపీరైట్ చట్టాలను స్పష్టంగా ఉల్లంఘించడమేనని తెలిపారు. ఈ ఉల్లంఘనకు గాను చిత్ర నిర్మాతలు తక్షణమే రూ. 5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, సినిమా నుంచి ఆ మూడు పాటలను వెంటనే తొలగించాలని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని కూడా ఇళయరాజా కోరారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో, అజిత్ కథానాయకుడిగా 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం తెరకెక్కింది. యాక్షన్ కామెడీ జానర్‌లో రూపొందిన ఈ సినిమా ఏప్రిల్ 10వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఫర్వాలేదనే టాక్ తో ప్రదర్శితమవుతోంది. కాగా, ఇళయరాజా పంపిన లీగల్ నోటీసులపై 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్ర నిర్మాణ సంస్థ ఇంకా అధికారికంగా స్పందించలేదు.

# స్పెషల్ సాంగ్ లో కేథరిన్ హై గ్లామర్ ట్రీట్

గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాల్లో బిజీగా ఉన్న కేథరిన్ త్రెసా, తాజాగా తమిళ పరిశ్రమలోకి మళ్లీ అడుగుపెట్టింది. హీరో, దర్శకుడు సుందర్.సి నటిస్తున్న తాజా సినిమా 'గ్యాంగర్స్' లో కేథరిన్ స్పెషల్ సాంగ్ లో మెరిసింది. 'కుప్పన్' అంటూ సాగే ఈ సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతోంది. ఇటీవల తమన్నా, రాశి ఖన్నా కాంబినేషన్‌లో రూపొందిన అరణ్మణై 4 లో "అచ్చాచో" పాటకి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు ఆ ఫార్ములాను సుందర్.సి మరోసారి వాడేలా కనిపిస్తున్నారు. గ్యాంగర్స్ లో వస్తున్న ఈ సాంగ్ లో కేథరిన్ తన గ్లామర్, ఎనర్జీతో ప్రేక్షకుల మనసు దోచేసింది. సుందర్.సి – వడివేలు కాంబినేషన్ తిరిగి వస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్న ఈ చిత్రానికి ఈ పాట మరింత క్రేజ్ తీసుకొచ్చింది. పాటలోని విజువల్స్ కలర్‌ఫుల్‌గా ఉండగా.. కేథరిన్ డాన్స్ మూవ్స్, ఎక్స్‌ప్రెషన్స్ ప్రత్యేకంగా నిలిచాయి.

ఇంతకాలంగా తమిళంలో కనిపించని ఈ బ్యూటీ.. మళ్లీ అక్కడి ప్రేక్షకుల హృదయాలను దోచేందుకు రెడీ అయ్యింది. మద్రాస్ సినిమాతో తమిళంలో ఎంట్రీ ఇచ్చిన కేథరిన్.. ఆ తర్వాత తెలుగు సినిమాల్లో మంచి గుర్తింపు పొందింది. ఈ సాంగ్ కోసం ప్రత్యేకంగా రిహార్సల్స్ చేసిన కేథరిన్, ఫిట్‌నెస్ పరంగా కూడా శ్రమించి తన ఫిజిక్‌ను మెయింటైన్ చేసింది. సంగీతం, కొరియోగ్రఫీకి సోషల్ మీడియాలో మంచి ఫీడ్‌బ్యాక్ వస్తోంది. ప్రేక్షకులు ఈ పాటను మళ్లీ మళ్లీ చూస్తున్నారంటే.. కేథరిన్ స్టెప్పుల మ్యాజిక్ పనిచేసిందని చెప్పొచ్చు. గ్యాంగర్స్ సినిమా ఏప్రిల్ 24న విడుదలకు సిద్ధంగా ఉంది. కేథరిన్ సాంగ్ ఈ సినిమా హైలైట్‌గా నిలవనుందని టాక్. ఇప్పటికే ఈ పాట వలన సినిమా మీద మరింత పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. బాక్సాఫీస్ వద్ద ఈ స్పెషల్ సాంగ్ ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి. తమిళ పరిశ్రమలో మళ్లీ తన స్థానం సంపాదించాలన్న కేథరిన్ ప్రయత్నానికి ఇది పాజిటివ్ స్టెప్ అనే చెప్పాలి. గ్యాంగర్స్ ద్వారా ఆమె తిరిగి అక్కడ ఫుల్ ఫామ్ లోకి వస్తుందేమో చూడాలి. అలాగే టాలీవుడ్ లో కూడా ఆమె మళ్ళీ పెద్ద సినిమాల్లో ఛాన్సులు అందుకోవాలని ప్రయత్నం చేస్తోంది.



# 'హిట్ 3' కి నా కుమారుడ్ని కూడా తీసుకెళ్లను: నాని

క్రైమ్ థ్రిల్లర్ చిత్రం 'హిట్ 3' ప్రమోషన్స్‌లో భాగంగా హీరో నాని మీడియా ముందు కీలక వ్యాఖ్యలు చేశారు. నాని, శ్రీనిధి శెట్టి హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో సోమవారం విశాఖపట్నంలో ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం హైదరాబాద్‌లో ఈ చిత్రంపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు నాని ఆసక్తికరంగా సమాధానాలు ఇచ్చారు. ఈ మూవీ క్రైమ్ థ్రిల్లర్ కావున పిల్లలకు చూపించవద్దని చెప్పడం తన బాధ్యత అని అన్నారు. తన కుమారుడిని కూడా ఈ సినిమాకు తీసుకువెళ్లనని పేర్కొన్నారు. ఈ సినిమా కారణంగా ఓ వర్గం ప్రేక్షకులు తగ్గితే మరో వర్గం ప్రేక్షకులు పెరుగుతారని అన్నారు.

దసరా మూవీలో కూడా వైలెన్స్ ఉందని, అయినా బ్లాక్‌బస్టర్ అయిన విషయాన్ని నాని గుర్తు చేశారు. ఈ సినిమా ట్రైలర్ చూస్తే వైలెన్స్ అనిపించవచ్చని కానీ సినిమా చూసేటప్పుడు ఇంత వైలెన్స్ ఏంటనే ఆలోచన రాదని, ప్రేక్షకులు కథలో లీనమవుతారని నాని చెప్పుకొచ్చారు.



# ఆ సీన్స్ చేసేటప్పుడు వణికిపోయా



తమిళ స్టార్ నటుడు విజయ్ సేతుపతి, టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఉగాది రోజునే ఈ సినిమాను అనౌన్స్ చేశారు. పూరీ డైరెక్షన్ లో పూరీ కనెక్ట్స్ బ్యానర్ లో ఛార్మీ కౌర్, పూరీ ఈ సినిమాను నిర్మించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసినప్పటి నుంచి ఆడియన్స్ నుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. అసలు ఫామ్ లోని లేని, గత కొంతకాలంగా వరుస డిజాస్టర్లు మూట గట్టుకుంటున్న పూరీకి ఛాన్స్ ఎలా ఇచ్చారని విజయ్ సేతుపతిని అడుగుతున్నారు నెటిజన్లు. తాజాగా ఈ విషయమై సేతుపతి రెస్పాండ్ అయి మాట్లాడారు. పూరీ చెప్పిన కథ తనకు చాలా బాగా నచ్చిందని, డైరెక్టర్ల ట్రాక్ రికార్డు చూసి తాను సినిమాలను ఒప్పుకోనని, స్క్రిప్ట్ నచ్చితే సినిమా చేస్తానని సేతుపతి తెలిపారు. పూరీ చెప్పిన కథ లాంటి సినిమాలు తానెప్పుడూ చేయలేదని, కొత్త వాటికి ప్రాధాన్యం ఇస్తూ, గతంలో చేసిన తరహా కథలు రిపీట్ కాకుండా చూసుకునే క్రమంలో పూరీ తనకు కథ చెప్పారని, ఆ కథ నచ్చే సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చానని, జూన్ నుంచి సినిమా షూటింగ్ మొదలుకానున్నట్టు చెప్పిన సేతుపతి, ఆ సినిమాలో టబు లాంటి గొప్ప నటితో స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే 50 సినిమాలు చేసిన సేతుపతి తాను ఇప్పటివరకు చేసిన సినిమాల్లో మహారాజా ఎంతో స్పెషల్ అని, అందులోని క్యారెక్టర్ చాలా కష్టమైనదని అన్నారు. అందులో పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించిన సీన్స్ చేసేటప్పుడు వణికిపోయానని, ఉప్పెన, సూపర్ డీలక్స్ సినిమాల్లోని క్యారెక్టర్లు కూడా కష్టమైనవేనని కానీ మహారాజా సినిమా స్పెషల్ అని దానికి కారణం రియల్ లైఫ్ లో తాను ఓ అమ్మాయికి తండ్రి కావడమేనని తెలిపారు. స్ట్రాంగ్ మెసేజ్ ఉన్న సినిమాలను చేయడమే తన బలమని చెప్తున్న సేతుపతి, ఆయన సినిమాల్లో ఎప్పుడూ వినోదంతో పాటూ సమాజానికి ఉపయోగపడే సందేశం ఉండాలని కోరుకుంటానని చెప్తున్నారు. ప్రస్తుతం మిస్కిన్ దర్శకత్వంలో ట్రైన్ సినిమాలో నటిస్తున్న యాక్షన్ మూవీతో పాటూ సేతుపతి చేతిలో పూరీ సినిమా, మరో రెండు తమిళ సినిమాలున్నాయి.

# రాజకీయాల నుంచి సినిమాల్లోకి ఒకే ఒక్కడు!

సినిమాల్లో సక్సెస్ అయిన తర్వాత రాజకీయల్లోకి వెళ్లిన నటులు ఎంతో మంది. ఎన్టీఆర్, కోట శ్రీనివాసరావు, బాబు మోహన్, మురళీ మోహన్, కృష్ణ, కృష్ణం రాజు, రోజా ఇలా చాలా మంది ఉన్నారు. వీళ్లంతా రాజకీయాల్లో మంచి పేరు సంపాదించారు. అటుపై చిరంజీవి కూడా ప్రజారాజ్యం పార్టీతో ప్రజల్లోకి వెళ్లారు కానీ సీఎం మాత్రం కాలేకపోయారు. ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యుడిగా కొన్నాళ్లు బాధ్యతలు వహించారు. అటుపై పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించి మంచి సక్సెస్ అయ్యారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడితో చేతులు కలపడంతో పవన్ కళ్యాణ్‌కి సక్సెస్ వచ్చింది. ఇలా సినిమాల నుంచి రాజకీయాల్లోకి వెళ్లింది చాలా మంది. ఒక్క టాలీవుడ్ లోనే కాదు. బాలీవుడ్, కోలీవుడ్ , మాలీవుడ్ ఇలా చాలా పరిశ్రమల్లో నటులుగా సక్సెస్ అయిన తర్వాతే రాజకీయ నాయకులుగానూ సక్సెస్ అయ్యారు. అయితే రాజకీయాల నుంచి సినిమాల్లోకి వచ్చిన వారు మాత్రం ఒకే ఒక్కరు. అతడే జగ్గారెడ్డి. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ లీడర్ గా ఉన్న జగ్గారెడ్డి రాజకీయంగా చాలా సీనియర్. ఆరంగంలో అపార అనుభవం సంపాదించారు. వివిధ పదువులు చేపట్టారు. అలాంటి నాయకుడి మనసు ఇప్పుడు సినిమాలు కోరుకోవడంతో 58 ఏళ్ల వయసులో నటుడిగా తెరంగేట్రం చేసారు. జగ్గారెడ్డిటైటిల్ తో తెరకెక్కుతోన్న చిత్రంలో జగ్గారెడ్డి మెయిన్ రోల్ పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని రామానుజం తెరకెక్కిస్తున్నాడు. ఓయువ జంట ప్రేమ కథానేపథ్యంలో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఆ యువ జంట ప్రేమకు అండగా నిలిచే పెద్ద తరహా పాత్రలో జగ్గారెడ్డి కనిపిస్తారు. అలాగని జగ్గారెడ్డిలో యూత్ యాంగిల్ ని టచ్ చేయలేదు అను కోవద్దు. వయసులో ఉన్నప్పుడు జగ్గారెడ్డి చేసిన అల్లరి కూడా సినిమాలో హైలైట్ అవుతుంది. జగ్గారెడ్డి వయసులో ఉన్న పాత్రను ఓ యువ నటుడు పోషిస్తున్నాడు. జగ్గారెడ్డి స్టూడెంట్ లైఫ్...లీడర్ గా ఎదిగిన విధానం ఇవన్నీ కూడా జగ్గారెడ్డిలో చూపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన జగ్గారెడ్డి పోస్టర్లకు మంచి రెస్పాన్స్ వస్తోంది.

